RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 139, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 30 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-

# అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..




ఏపీ, తెలంగాణకు మరో వారం రోజులపాటు భారీ వర్షాలే

ఛత్తీస్‌గఢ్‌లో అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు

ఏపీలోని 6 ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద సిగ్నల్ జారీ

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వానల అంచనా

# అమరావతి మీదుగా బుల్లెట్ రైలు.. తెలుగు రాష్ట్రాల్లో రెండు కీలక కారిడార్లకు ఆమోదం!

ఏపీ మీదుగా రెండు బుల్లెట్ రైలు కారిడార్లకు ప్రాథమిక ఆమోదం

హైదరాబాద్-చెన్నై మార్గం రాజధాని అమరావతి మీదుగా నిర్మాణం

రాయలసీమ జిల్లాల గుండా హైదరాబాద్-బెంగళూరు మరో కారిడార్

సీమ కారిడార్‌లో కర్నూలు, అనంతపురం సహా 6 స్టేషన్లు

ప్రధాన నగరాల మధ్య భారీగా తగ్గనున్న ప్రయాణ సమయం



## రేవంత్ రెడ్డిని కలిసి, కీలక విన్నపం చేసిన ఒవైసీ సోదరులు

మిలాద్-ఉన్-నబీ వేడుకలపై సీఎంకు వినతిపత్రం అందజేత

ప్రాచీన మసీదులు, దర్గాల అలంకరణకు ఉచిత విద్యుత్ కోరిన నేతలు

సెప్టెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా జులూస్‌కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, మిగతా..2లో

# ప్రతిపక్ష నేతగా దూసుకెళుతున్న రాహుల్..

- ★ప్రతిపక్ష కూటమికి నాయకుడిగా రాహుల్ గాంధీకే ప్రజా మద్దతు
- ★ఇండియా టుడే-సీఓటర్ 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో వెల్లడి
- ★రాహుల్‌కు 28.2 శాతం మంది ఓటు, రెండో స్థానంలో మమతా బెనర్జీ
- ★లోక్‌సభ ప్రతిపక్ష నేతగా రాహుల్ పనితీరు మెరుగుపడిందని వెల్లడి
- ★ఆయన పనితీరు 'అద్భుతం' అన్న వారి సంఖ్య 28 శాతానికి పెరుగుదల
- ★గత సర్వేతో పోలిస్తే రాహుల్‌పై వ్యతిరేకత గణనీయంగా తగ్గుదల



ఢిల్లీ: కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీయే అత్యంత సమర్థుడని తాజా సర్వేలో వెల్లడైంది. ఇండియా టుడే-సీఓటర్ నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో అత్యధిక మంది ప్రజలు రాహుల్ వైపే మొగ్గు చూపారు. ప్రతిపక్షాలను సమర్థంగా నడిపించగల నేత ఎవరనే ప్రశ్నకు, సర్వేలో పాల్గొన్న వారిలో 28.2 శాతం మంది రాహుల్ గాంధీకి మద్దతు తెలిపారు. ఈ సర్వేలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ 7.7 శాతం ఓట్లతో మిగతా..2లో



## ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది

- రుషికొండ ప్యాలెస్ లో బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్




## రామసేతుకు జాతీయ హెూదా

కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

- రామసేతుకు జాతీయ హెూదాపై సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్
- విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు
- కేంద్ర సాంస్కృతిక శాఖ, పురావస్తు శాఖకు నోటీసులు

# ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీకి లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

- ❖ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ❖దేశానికి ఫ్రూట్ కేపిటల్, ఆక్వా హబ్‌గా ఆంధ్రప్రదేశ్ ఉందన్న ముఖ్యమంత్రి
- ❖రూ. 200 కోట్లు దాటిన ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని వెల్లడి
- ❖175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నామన్న సీఎం
- ❖'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్' కింద ముందుకు రావాలని యువతకు పిలుపు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఈ రంగంలో ఏకంగా లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ప్రకటించారు. విశాఖలో జరిగిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సదస్సులో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలు, ప్రభుత్వ పాలసీల గురించి వివరించారు. ప్రస్తుతం దేశ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ 9 శాతంమిగతా..2లో

## చంద్రబాబు మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు

చంద్రబాబు హామీలపై మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన వైఎస్ జగన్

మహిళల ఉచిత బస్సు పథకాన్ని చెప్పిన విధంగా అమలు చేయడం లేదని విమర్శ

మొత్తం 11,256 బస్సులు ఉంటే అందులో కేవలం 6,700 బస్సులకే పరిమితం చేశారన్న జగన్



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. చంద్రబాబు మోసాలతో అక్కచెల్లెమ్మలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు.




## నేతాజీ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని ప్రధానికి అనితా బోస్ విజ్ఞప్తి

నాకు వయసు మీద పడుతోంది.. ఆ సమస్యకు ముగింపు పలకండి

జపాన్ లో ఉన్న మోదీకి సుభాష్ చంద్రబోస్ కుమార్తె విన్నపం

మోదీ జపాన్ పర్యటన నేపథ్యంలో అనితా బోస్ అభ్యర్థన

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య




అమరావతి: 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతా..2లో




## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం

ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని

# హైడ్రా పనితీరుపై హైకోర్టు ప్రశంసల వర్షం

రాంనగర్‌లో రోడ్డును ఆక్రమించి కట్టిన వాణిజ్య భవనం కూల్చివేత

కూల్చివేతపై బిల్డర్ పిటిషన్..

విచారణలో కోర్టు కీలక వ్యాఖ్యలు

అక్రమ కట్టడాల తొలగింపులో హైడ్రా సేవలు అవసరమన్న న్యాయస్థానం

ప్రజా ప్రయోజనాలకే పెద్దపీట వేయాలని స్పష్టం చేసిన హైకోర్టు



హైదరాబాద్: నగరంలో రోడ్లపై ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న అక్రమ కట్టడాలను తొలగించడంలో హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హైడ్రా) కీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ హైకోర్టు ప్రశంసించింది. హైదరాబాద్‌ను పర్యావరణ మిగతా..2లో

# చంద్రబాబు మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు

మొదటి పేజి తరువాయి



చంద్రబాబు మోసాలతో అక్కచెల్లెమ్మలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట హామీ ఇచ్చి, ఆ చిన్న హామీని కూడా చెప్పిన విధంగా అమలు చేయడం లేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు సూపర్-6, సూపర్-7 అంటూ అద్భుత సన్నివేశాలతో సినిమాలు, సీరియళ్లను మించిన వీడియో ప్రకటనలతో మహిళలందరినీ నమ్మించారని దుయ్యబట్టారు. అధికారంలోకి వస్తే జూన్ నుంచే హామీలు అమలు చేస్తామని ఇంటింటా బాండ్లు పంచి, 14 నెలల పాటు ఆ ఊసే ఎత్తలేదని, తీరా ఇప్పుడు అతి చిన్న హామీ అయిన ఉచిత బస్సు ప్రయాణం కూడా అన్ని బస్సుల్లో కాదని, కొన్ని బస్సుల్లోనే ఉచితం అంటున్నారని విమర్శించారు. ఆ కొన్ని బస్సుల్లో కూడా సవాలక్ష ఆంక్షలు పెట్టారని, రాష్ట్రం అంతా కాకుండా కొన్ని చోట్లకే పరిమితం చేశారని విమర్శించారు. ఆర్టీసీలో 16 కేటగిరీల బస్సులు ఉంటే అందులో కేవలం 5 రకాల బస్సుల్లోనూ, మొత్తం 11,256 బస్సులు ఉంటే అందులో కేవలం 6,700 బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణాన్ని పరిమితం చేశారన్నారు. ఈ బస్సుల్లో కూడా ఆంక్షలు విధించారని, 1,560 ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉంటే, అందులో 950 నాన్ స్టాప్ బస్సులకు ఈ పథకం వర్తించదంటూ ఏకంగా బోర్డులు పెడుతున్నారని ఆరోపించారు. ఇది అక్కచెల్లెమ్మలకు చేసిన మోసం కాదా? దగా కాదా? అని జగన్ నిలదీశారు. చంద్రబాబు ఇంత మోసం చేసి కూడా చేస్తున్న ప్రచారాలు చూస్తుంటే విడ్డూరంగా ఉన్నాయని జగన్ అన్నారు. బస్సు ఎక్కితే చాలు మహిళలంతా లక్షాధికారులు అయిపోయినట్టుగా ఆయన చేస్తున్న ప్రకటనలు విని మహిళలంతా నివ్వెరపోతున్నారని తెలిపారు. 2014-19 మధ్య డ్వాక్రా రుణాల మాఫీ పేరిట మాయ చేసి, చివరికి వడ్డీ సైతం ఎగరగొట్టి, తర్వాత వెన్నుపోటు పొడిచిన రోజులను కూడా మహిళలంతా మరోసారి గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. వైకాపా ఐదేళ్ల కాలంలో చేసిన మంచిని కూడా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో దేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన అమ్మఒడి పథకాన్ని మొదటి ఏడాది చంద్రబాబు ఎగ్గొట్టారని జగన్ ఆరోపించారు. ఒక్కో ఏడాది ఒక్కో పిల్లాడికి రెండేళ్లకు గాను రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.13 వేలే ఇచ్చారని, చాలా మంది పిల్లలకు అది కూడా అందలేదని విమర్శించారు. మొత్తం 87 లక్షల మంది పిల్లలకు ఇవ్వాల్సి ఉంటే, 30 లక్షల మంది పిల్లలకు కోత పెట్టారని ఆరోపించారు. మహిళల స్వయం సాధికారత కోసం, వారి కాళ్ల మీద వారు నిలబడేలా తాము హామీ ఇచ్చిన విధంగా ఆసరా కింద రూ.25,571 కోట్లు వారి చేతికే అందించామని జగన్ అన్నారు. సున్నా వడ్డీ కింద మరో రూ.5 వేల కోట్లు అదనంగా ఇచ్చామని, ఇది గతంలో ఎప్పుడూ జరగలేదని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి కోసం చేయూత కింద ప్రతి ఏటా ఆ అక్కచెల్లెమ్మలకు రూ.18,750 చొప్పున 33,14,901 మందికి రూ.19,189.59 కోట్లు నేరుగా వారి చేతికే ఇచ్చి, అమూల్, పీ అండ్ జీ, హిందుస్థాన్ లీవర్, మహీంద్రా, ఐటీసీ లాంటి ప్రఖ్యాత సంస్థలను బ్యాంకులతో అనుసంధానం చేస్తూ, వారి కాళ్లమీద వాళ్లు నిలబడేలా ప్రోత్సహిస్తూ, బ్రహ్మాండంగా అమలు చేశామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాపు నేస్తం కింద 4,62,878 మంది కాపు అక్కచెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.2,029 కోట్లు, మేనిఫెస్టోలో పెట్టకపోయినా అగ్రకులాల్లోని పేదలైన అక్కచెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఈబీసీ నేస్తం కింద మరో 4,95,269 మందికి రూ.1,876 కోట్లు ఇచ్చామని తెలిపారు. 1.05 కోట్ల మంది మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేసి, డ్వాక్రా రుణాలపై వారు కట్టాల్సిన వడ్డీని తమ ప్రభుత్వమే భరిస్తూ రూ.4,969 కోట్లు చెల్లించామని తెలిపారు. 31 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు అక్కచెల్లెమ్మలకే ఇస్తూ వారి పేరు మీదే రిజిస్ట్రేషన్ చేశామని, ఇందులో ఏకంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని జగన్ పేర్కొన్నారు. మహిళా సాధికారతలో తమ పరిపాలనా కాలం ఒక స్వర్ణయుగమని, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయమని, తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు. కొనసాగుతున్న ఈ పథకాలన్నింటినీ చంద్రబాబు నిర్దాక్షిణ్యంగా రద్దు చేసి, మహిళలను మళ్లీ పేదరికంలోకి నెట్టి, లక్షలాది కుటుంబాలను దెబ్బతీశారని జగన్ ఆరోపించారు. చేయకూడని ద్రోహం చేస్తూ, పైగా ఇచ్చిన అరకొర బస్సుల్లో ప్రయాణిస్తే లక్షాధికారులు అయిపోతారంటూ మోసపుచ్చే మాటలు మాట్లాడుతున్నారని, చంద్రబాబు చేస్తున్నది మోసం కాదా? దగా కాదా? అని ప్రశ్నించారు. అంతేకాదు, మీరు ఏడాదికి ఇస్తానన్న 3 ఉచిత సిలిండర్ల పథకం కూడా ఈ మాదిరిగానే అఘోరించిందని విమర్శించారు. గత ఏడాది మూడు సిలిండర్లకు గాను మీరు ఇచ్చింది ఒక్కటేనని, రాష్ట్రంలో 1.59 కోట్ల కనెక్షన్లు ఉంటే, ఏడాదికి మూడు సిలిండర్లకు గాను రూ.4,100 కోట్లు అవసరం అవుతాయని తెలిపారు. మొదటి ఏడాది ఇచ్చింది ఒక్క సిలిండర్ మాత్రమేనని, అది కూడా అందరికీ ఇవ్వలేదని, ఖర్చు చేసింది కూడా కేవలం రూ.764 కోట్లు మాత్రమేనని, మిగిలిన 2 సిలిండర్లు ఎగ్గొట్టారని ఆరోపించారు. ఇప్పుడు రెండో ఏడాది కూడా అదే పరిస్థితి నెలకొందని, మూడు సిలిండర్ల కోసం రూ.4,100 కోట్లకు గాను ఇప్పటికి ఇచ్చింది కేవలం రూ.747 కోట్లు మాత్రమేనని విమర్శించారు. ఇది మోసం కాదా? దగా కాదా? అని ప్రశ్నించారు. అందుకే బాబు ష్యూరిటీ... మోసం గ్యారెంటీ కార్యక్రమం వైకాపా నిర్వహిస్తోందని జగన్ అన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసి, కీలక విన్నపం చేసిన ఒవైసీ సోదరులు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, త్వరలో జరగనున్న మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఏర్పాట్లకు సంబంధించి పలు కీలక విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని వారు సీఎంకు అందజేశారు. మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కలిసి సీఎంను కలిసిన ఒవైసీ సోదరులు, పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని ప్రాచీన మసీదులు, దర్గాలను విద్యుద్దీపాలతో అలంకరించేందుకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని తమ వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ జులూస్ (శోభాయాత్ర) శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. కమిటీ సభ్యులు చేసిన విజ్ఞప్తుల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.

## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

ఢిల్లీ: భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

## రామసేతుకు జాతీయ హోదా
### కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: రామసేతువును జాతీయ వారసత్వ కట్టడంగా ప్రకటించాలన్న డిమాండ్‌పై సుప్రీంకోర్టు కీలక ముందడుగు వేసింది. ఈ అంశంపై బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. నిర్దిష్ట సమయంలోగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ స్వామి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) డైరెక్టర్, ఏఎస్ఐ తమిళనాడు ప్రాంతీయ డైరెక్టర్ ఈ నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. స్వామి తరఫున సీనియర్ న్యాయవాది విభా దత్తా మఖిజా, న్యాయవాది సత్య సబర్వాల్ వాదనలు వినిపించారు. రామసేతువును జాతీయ స్మారక చిహ్నంగా ప్రకటించే విషయంలో తన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రామసేతువుకు సంబంధించిన మతపరమైన, చారిత్రక ప్రాముఖ్యతను గుర్తించి, దాని పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు. ఈ విషయంపై గత ఏడాది జనవరిలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ప్రభుత్వానికి మరిన్ని పత్రాలు సమర్పించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో, మే 13న మళ్లీ కేంద్ర సాంస్కృతిక మంత్రికి విజ్ఞప్తి చేసి, తాజాగా సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేశారు.

## నేతాజీ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని
## ప్రధానికి అనితా బోస్ విజ్ఞప్తి

ఢిల్లీ: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలను భారతదేశానికి తీసుకురావాలని ఆయన కుమార్తె అనితా బోస్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆమె ఈ అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన వయసు మీద పడుతున్నందున, ఈ సమస్యకు త్వరగా ఒక ముగింపు పలకాలని ఆమె విన్నవించారు. ప్రస్తుతం జర్మనీలో నివసిస్తున్న 82 ఏళ్ల అనితా బోస్ ఈరోజు ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తే, తన తండ్రి అస్థికలను స్వదేశానికి తీసుకురావాలని కచ్చితంగా కోరతానని ఆమె స్పష్టం చేశారు. "గతంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం నా తండ్రి అస్థికలను తీసుకురావడానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వం కొనసాగించాలి. నా వయసు రీత్యా ఈ విషయం నాకు మరింత అత్యవసరంగా మారింది" అని ఆమె భావోద్వేగంగా అన్నారు. "ఈ సమస్యకు ఒక ముగింపు కావాలని నేను కోరుకుంటున్నాను. ఈ బాధ్యతను నా కొడుక్కి వారసత్వంగా ఇవ్వాలని నేను అనుకోవడం లేదు" అని అనితా బోస్ చెప్పారు. ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని, తన తండ్రి యావత్ దేశానికి చెందిన వ్యక్తి అని ఆమె గుర్తుచేశారు. 1945 ఆగస్టు 18న తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో నేతాజీ మరణించినట్లు పలు జాతీయ, అంతర్జాతీయ విచారణలు నిర్ధారించాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన, అక్కడి సైనిక ఆసుపత్రిలో కన్నుమూశారని నివేదికలు తెలిపాయి. ఆయన అస్థికలను జపాన్‌లోని టోక్యోలో ఉన్న రెంకోజీ బౌద్ధ ఆలయంలోని ఒక కలశంలో భద్రపరిచినట్లు బలంగా విశ్వసిస్తున్నారు.

## హైదరాబాద్‌లో సముద్రతీరం..
### 35 ఎకరాల్లో అద్భుత నిర్మాణం!

హైదరాబాద్: భాగ్యనగర వాసులకు, పర్యాటకులకు శుభవార్త. సముద్రపు అలల సవ్వడి వినాలన్నా, ఇసుక తిన్నెలపై సేద తీరాలన్నా ఇకపై ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. త్వరలోనే ఆ అద్భుతమైన అనుభూతిని హైదరాబాద్ నగరంలోనే పొందే అవకాశం కలగనుంది. భూపరివేష్టిత రాష్ట్రమైన తెలంగాణలో సముద్ర తీర లోటును తీర్చేందుకు ప్రభుత్వం ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కొత్వాల్‌గూడలో సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో ఒక కృత్రిమ సముద్ర తీరాన్ని (ఆర్టిఫిషియల్ బీచ్) నిర్మించబోతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 225 కోట్లు వెచ్చించనుంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీపీపీ) చేపట్టనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్‌లోనే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో కేవలం బీచ్ మాత్రమే కాకుండా పర్యాటకులను ఆకట్టుకునేలా అనేక ప్రత్యేకతలు ఉండనున్నాయి. చిన్నారులు, యువత కోసం స్పోర్ట్స్, వినోద కార్యక్రమాలు, పెద్దలు ప్రశాంతంగా గడిపేందుకు అనువైన వాతావరణం ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టులో భాగంగా పెద్ద సరస్సు, ఇసుక తిన్నెలు, వేవ్ పూల్స్, ఫౌంటెన్లు, లగ్జరీ హోటళ్లు, ఫ్లోటింగ్ విల్లాలు, ఫుడ్ కోర్టులు, థియేటర్లు, సైక్లింగ్ ట్రాక్‌లు వంటివి కూడా అభివృద్ధి చేయాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ఆర్టిఫిషియల్ బీచ్ హైదరాబాద్ పర్యాటక రంగంలో ఒక సరికొత్త ఆకర్షణగా నిలవనుందని భావిస్తున్నారు.

## అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలను వర్షాలు ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండటంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఓడరేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.

## అమరావతి మీదుగా బుల్లెట్ రైలు..
## తెలుగు రాష్ట్రాల్లో రెండు కీలక కారిడార్లకు ఆమోదం!
### ఏపీ మీదుగా రెండు బుల్లెట్ రైలు కారిడార్లకు ప్రాథమిక ఆమోదం

అమరావతి/హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో బుల్లెట్ రైలు పరుగులు పెట్టేందుకు మార్గం సుగమమైంది. రాష్ట్రంలోని కీలక ప్రాంతాల మీదుగా రెండు హై-స్పీడ్ రైల్ కారిడార్ల నిర్మాణానికి కేంద్రం ప్రాథమికంగా ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై కారిడార్, రాయలసీమ జిల్లాల గుండా హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులతో రాష్ట్ర రవాణా వ్యవస్థ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని అంచనా వేస్తున్నారు.

రాజధానిని తాకనున్న హైదరాబాద్-చెన్నై మార్గం

హైదరాబాద్-చెన్నై మధ్య నిర్మించే బుల్లెట్ రైలు మార్గం రాజధాని అమరావతి (సీఆర్‌డీఏ) మీదుగా వెళ్లనుంది. మొత్తం 744.5 కిలోమీటర్ల పొడవైన ఈ అలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ కారిడార్‌లో ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా 448.11 కిలోమీటర్ల మేర ట్రాక్ ఉంటుంది. ఏపీ పరిధిలో అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, నాయుడుపేట, తడ వద్ద మొత్తం ఎనిమిది స్టేషన్లను నిర్మించనున్నారు. తెలంగాణలో ఆరు స్టేషన్లు ఉంటాయి. ఈ మార్గం శంషాబాద్ నుంచి నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం మీదుగా ఏపీలోకి ప్రవేశించి సీఆర్‌డీఏ గుండా వెళ్తుంది.

రాయలసీమ మీదుగా బెంగళూరుకు బుల్లెట్ ప్రయాణం

మరోవైపు, రాయలసీమ వాసులకు ప్రయోజనం చేకూర్చేలా హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌ను రూపొందించారు. 576.6 కిలోమీటర్ల పొడవైన ఈ మార్గం ఎక్కువగా ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతరంగా సాగుతుంది. ఈ మార్గంలో ఏపీ పరిధిలో కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, హిందూపురం స్టేషన్లతో పాటు, కియా పరిశ్రమను దృష్టిలో ఉంచుకుని శ్రీ సత్యసాయి జిల్లా దుద్దేబండ వద్ద మరో స్టేషన్‌ను ప్రతిపాదించారు. ఈ కారిడార్‌లో ఏపీలో 263.3 కిలోమీటర్ల మేర రైలు మార్గం ఉంటుంది. ఈ రెండు కారిడార్లు పూర్తికావడంతో పాటు, ఇప్పటికే ప్రతిపాదనలో ఉన్న బెంగళూరు-చెన్నై ప్రాజెక్టు కూడా అందుబాటులోకి వస్తే... హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగళూరు నగరాల మధ్య ఒక బుల్లెట్ రైలు చతుర్భుజి ఏర్పడుతుంది. దీనివల్ల ఈ మహానగరాల మధ్య ప్రయాణ సమయం కేవలం ఒకటి రెండు గంటలకు తగ్గిపోనుంది. ఇది వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

## ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది

అమరావతి: జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ను పరిశీలించి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్... మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండకు చేరుకున్నారు. భవనాల లోపల ఉన్న అత్యంత విలాసవంతమైన బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లను చూసి విస్తుపోయారు. ప్రజాధనంతో ఇలాంటి ప్యాలెస్ లు అవసరమా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు. గతంలో ఇక్కడ హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏటా సుమారు ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని తెలిపారు. కానీ, ఇప్పుడు ఈ కొత్త భవనాల నిర్వహణకే దాదాపు కోటి రూపాయల బిల్లులు బకాయి పడిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాల నిర్మాణం, ఖర్చు, పర్యావరణ విధ్వంసం వంటి అన్ని అంశాలపై శాసనసభ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ నిర్మాణాలను పరిశీలించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు వచ్చానని తెలిపారు. పాడైపోతున్న భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## అన్ని ఆధారాలున్నా దోషులకు శిక్ష పడటం లేదు

అమరావతి: తన చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి జగన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడని, అందుకే జగన్‌ను, ఆయన సోదరుడు అవినాశ్ రెడ్డిని కాపాడటం కోసం మోదీ సీబీఐ గొంతు నొక్కుతున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసు దర్యాప్తును ప్రస్తావిస్తూ, ఈ కేసులో మళ్లీ విచారణ ఎందుకు చేపట్టరని ప్రభుత్వాన్ని షర్మిల సూటిగా ప్రశ్నించారు. "వై నాట్?" అంటూ నిలదీశారు. ఇన్నేళ్లుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా కుమార్తె సునీత చేస్తున్న పోరాటంలో పూర్తి న్యాయం ఉందని, ఆమెకు తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ పనితీరుపై షర్మిల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సీబీఐ అనేది మోదీ చేతిలో ఒక కీలుబొమ్మగా మారిపోయింది. నిజంగా సీబీఐ చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే ఈపాటికే దోషులకు శిక్ష పడేది" అని అన్నారు. హత్య జరిగినప్పుడు సంఘటనా స్థలంలో అవినాశ్ రెడ్డి ఉన్నారని చెప్పడానికి గూగుల్ మ్యాప్ లొకేషన్లతో సహా బలమైన ఆధారాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇన్ని సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, అవినాశ్ రెడ్డిని కాపాడటానికే దర్యాప్తును నీరుగారుస్తున్నారని ఆమె ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు సరిగ్గా జరగడం లేదని సునీత చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉందని షర్మిల పేర్కొన్నారు.

## హైడ్రా పనితీరుపై హైకోర్టు ప్రశంసల వర్షం

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌ను పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు హైడ్రా చేస్తున్న కృషిని అభినందించింది. అక్రమ నిర్మాణాల తొలగింపు విషయంలో హైడ్రా సేవలు ఎంతో అవసరమని జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం గురువారం అభిప్రాయపడింది. హైదరాబాద్‌లోని రాంనగర్ మణెమ్మ వీధిలో రోడ్డును ఆక్రమించి ఒక వాణిజ్య సముదాయాన్ని నిర్మించారు. దీనిపై స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై స్పందించిన జీహెచ్‌ఎంసీ, హైడ్రా సహకారం తీసుకుంది. జమిస్తాన్‌పూర్ రాంనగర్ క్రాస్‌రోడ్ వద్ద రోడ్డుపై అక్రమంగా నిర్మించిన ఆ వాణిజ్య భవనాన్ని అధికారులు తొలగించారు. దీంతో రాంనగర్ ప్రధాన రహదారికి అడ్డంకి తొలగిపోయింది. అయితే, తన భవనాన్ని కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ ఆ వాణిజ్య సముదాయ నిర్మాణదారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. ప్రైవేటు ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీకి లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం దేశ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయ, అనుబంధ రంగాల వాటా 35 శాతంగా ఉందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందని అన్నారు. ఇప్పటికే 'ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన ఏపీ, దేశానికే 'ఆక్వా హబ్'గా కూడా నిలుస్తోందని ఆయన గుర్తుచేశారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు తమ ప్రభుత్వం 'ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0'ను అమలు చేస్తోందని చంద్రబాబు వివరించారు. రూ. 200 కోట్లకు పైబడిన పెట్టుబడులను 'మెగా ప్రాజెక్టు'లుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. కేవలం పెట్టుబడులే కాకుండా, ఆవిష్కరణలకు కూడా పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో, ఆవిష్కరణల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో కలిసి పనిచేయనున్నట్లు వెల్లడించారు. 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం అందిస్తాయని భరోసా ఇచ్చారు. మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్లను అందిపుచ్చుకుంటూ, ప్రపంచస్థాయి బ్రాండ్లను భారతదేశం నుంచి తయారు చేయాలన్నదే తమ ఆశయమని చంద్రబాబు పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఏపీ చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషకరమని అన్నారు.

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల
## ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి%-%2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి

'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

పాలనలో సాంకేతికతకు పెద్దపీట

పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేతగా దూసుకెళుతున్న రాహుల్..

మొదటి పేజి తరువాయి




ఈ సర్వేలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ 7.7 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ (6.7 శాతం), ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ (6.4శాతం), కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ (4.4 శాతం) వరుస స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన సర్వేతో పోలిస్తే రాహుల్ గాంధీ ఆదరణ పెరగడం గమనార్హం. అప్పుడు ఆయనకు 23.9 శాతం మద్దతు లభించగా, ఇప్పుడు అది 28.2 శాతానికి చేరింది. అయితే, గత ఏడాది ఆగస్టులో వచ్చిన 32.3 శాతంతో పోలిస్తే ఇది కొంత తక్కువే.

ప్రతిపక్ష నేతగా పనితీరు మెరుగుదల

లోక్‌సభ ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ పనితీరుపై కూడా ప్రజల అభిప్రాయం సానుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఆయన పనితీరు 'అద్భుతంగా' ఉందని చెప్పిన వారి సంఖ్య ఫిబ్రవరిలో 25 శాతం ఉండగా, ఇప్పుడు 28 శాతానికి పెరిగింది. అదే సమయంలో, ఆయన పనితీరు 'బాగాలేదు' (పూర్) అని చెప్పిన వారి సంఖ్య 27 శాతం నుంచి 15 శాతానికి గణనీయంగా తగ్గింది. మరో 22 శాతం మంది 'బాగుంది' అని, 16 శాతం మంది 'సాధారణం' అని అభిప్రాయపడ్డారు. ఇండియా టుడే-సీఓటర్ ఈ సర్వేను 2025, జులై 1 నుంచి ఆగస్టు 14 మధ్య దేశవ్యాప్తంగా అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో నిర్వహించింది. మొత్తం 2,06,826 మంది అభిప్రాయాలను సేకరించి ఈ నివేదికను రూపొందించింది.

## ప్రజా దర్బార్ లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ





**(నేటి శుభోదయ):** వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ లో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారు పాల్గొన్నారు నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల విజ్ఞప్తులను సావధానంగా ఆలకించిన జీవీ గారు, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభిస్తుందని, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం వల్ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం బోదిలవీడు సమీపంలో జరిగిన జంట హత్యలు...

**(నేటి శుభోదయ):** హత్యలు...జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు హత్యకేసులో పిన్నెల్లి సోదరులు నిందితులు. జంట హత్యల కేసులో ఏ6 పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7 వెంకట్రామిరెడ్డి. హత్య ఘటనలో పాల్గొన్న వ్యక్తులతో పిన్నెల్లి సోదరులు ఫోన్లో మాట్లాడారని అభియోగం. ఫోన్ కాల్స్ రికార్డులు ఉన్నాయని వాదనలు వినిపించిన ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్. పిన్నెల్లి సోదరులకు నేర చరిత్ర ఉందని హైకోర్టులో పోలీసుల తరపున వాదనలు. ముందస్తు బెయిల్ ఇస్తే సాక్షులను బెదిరిస్తారని పోలీసుల తరపున వాదనలు. పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేసిన ఏపీ హైకోర్టు.

## నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, పంచాయతీ రాజ్ కింద ఒక ప్రత్యేక కేంద్రం

### – సెంటర్ ఫర్ ఇంటర్నల్ ఆడిట్ ఇన్ రూరల్ డెవలప్మెంట్.




రాజేంద్ర నగర్,ఆగస్టు 29(నేటి శుభోదయ):నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, పంచాయతీ రాజ్ కింద ఒక ప్రత్యేక కేంద్రం అయిన సెంటర్ ఫర్ ఇంటర్నల్ ఆడిట్ ఇన్ రూరల్ డెవలప్మెంట్ (ఎంఓఆర్డి),"సామర్థ్య నిర్మాణ కార్యకలాపాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కార్యక్రమాలు, పథకాల అమలులో సామర్థ్యం,జవాబుదారీతనాన్ని నిర్ధారించడం" అనే దార్శనికతతో స్థాపించబడింది. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంఓఆర్డి)లోని చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ (సిసిఏ) కార్యాలయం యొక్క ఇంటర్నల్ ఆడిట్ వింగ్ కోసం నోడల్ సెంటర్గా,సిఐఏఆర్డి ఎంఓఆర్డి కార్యక్రమాలలో అంతర్గత ఆడిట్ ప్రక్రియలను బలోపేతం చేయడంలో,పంచాయతీ రాజ్ సంస్థలలో (పిఆర్ఎల్ఎస్) ఉన్న ఆడిట్ వ్యవస్థలపై పరిశోధన నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఒక ముఖ్యమైన ముందడుగులో,సిఐఏఆర్డి ఆగస్టు 29,2025న న్యూఢిల్లీలోని సి,ఏజీ కార్యాలయంలో భారతదేశ కంప్ట్రోలర్,ఆడిటర్ జనరల్ (సిఏజి) కింద అంతర్జాతీయ శిక్షణా కేంద్రం అయిన ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆడిట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ (ఐసిఏఎల్)తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓ యు) కుదుర్చుకుంది.ఈ వ్యూహాత్మక సహకారం అట్టడుగు స్థాయిలో,ముఖ్యంగా స్థానిక స్వపరిపాలన సందర్భంలో ఆడిట్ సామర్థ్యాలను,పాలనా విధానాలను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది.జ్ఞాన భాగస్వామ్యం, సామర్థ్య నిర్మాణం ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు పరస్పరం అంగీకరించిన కార్యక్రమాల కోసం అధ్యాపకుల మార్పిడి స్థానిక స్వపరిపాలనపై సహకార శిక్షణా కోర్సులు జాతీయ,అంతర్జాతీయ వర్క్షాప్లు/రైట్షాప్లు,రైట్షాప్ అవుట్పుట్ల ఆధారంగా కమ్యూనిటీ ఆడిటర్ల కోసం శిక్షణ మాడ్యూల్స్,మాడ్యులర్ ప్రోగ్రామ్ల అభివృద్ధి ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్ రిపోర్ట్ టెంప్లేట్ల ప్రామాణీకరణ ఈ అవగాహన ఒప్పందంపై భారత కంప్ట్రోలర్,ఆడిటర్ జనరల్ సమక్షంలో ఎంఐ ఆర్పిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్ర కుమార్,ఐఏఎస్,ఐసిఏఎల్ డైరెక్టర్ జనరల్ హెచ్.కె.ధర్మదర్శి అధికారికంగా సంతకం చేశారు.ఈ భాగస్వామ్యం బలమైన అంతర్గత ఆడిట్ వ్యవస్థలు,అట్టడుగు స్థాయిలో మెరుగైన పాలన,ప్రపంచవ్యాప్తంగా సమలేఖనం చేయబడిన ఆడిటింగ్ పద్ధతులకు మార్గం సుగమం చేయడానికి సిద్ధంగా ఉంది,గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల పారదర్శకత,జవాబుదారీతనానికి గణనీయంగా దోహదపడుతుందన్నారు.




## రాజేంద్ర నగర్ పత్తి కుంటను సందర్శించిన ఉన్నత అధికారులు



రాజేంద్రనగర్,ఆగస్టు29(శుభోదయ):చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి,రాజేందర్ సర్కిల్ కమిషనర్ సురేందర్ రెడ్డి,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ క్యాస్ట్ రెడ్డి ఇతర అధికారులు కలసి రాజేంద్రనగర్ లోని పత్తికొండ సందర్శించడం జరిగిందన్నారు.వినాయక చవితి నుండి మూడో రోజు కావడంతో వినాయకుల మండపాలు నిమజ్జనానికి వస్తుంటాయి.కాబట్టి భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉన్నారు.పత్తికొండ పాండు వద్ద ఒక క్రేను రావడం జరిగింది.ఐదవ రోజు ఇంకొక ట్రైన్ మొత్తం నాలుగు క్రేన్లు ఏర్పాటు చేయడం జరిగింది.పత్తికొండ చుట్టుప్రక్కల పూర్తిగా లైట్లు వేయడం జరిగింది.భక్తులకు పార్కింగ్ సౌకర్యం కల్పించడం జరిగింది.మంచినీటి సౌకర్యం హెచ్ఎంటివి వారితో ఏర్పాటు చేయడం జరిగింది.ఎప్పటికప్పుడు జిహెచ్ఎంసి సిబ్బంది పరిశుద్ధ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.రెండు ద క్లాక్ 24 గంటలు భక్తుల సౌకర్యం పోలీస్ వారు ట్రాఫిక్ సిబ్బంది ఇతర అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు పనిచేయడం జరుగుతుంది ఏర్పాట్లు అన్నీ కూడా రాజేందర్ గణేష్ ఉత్సవ సమితి యువకులు భక్తులు పనిచేయడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా గణేష్ మండపాలకు ఒక సూచన ఇవ్వడం జరుగుతుంది . ప్రతి సంవత్సరం లాగానే వినాయక చవితి రోజు ప్రతిష్ట కార్యక్రమంలో నిర్వహించుకొని భక్తులు తమ తమ సౌకర్యార్థం మూడవరోజు,ఐదవ రోజు,ఏడవ రోజు,తొమ్మిదవ రోజు,చివరిగా 11వ రోజు ఆరో తేదీ అనంత చతుర్దశి రోజున చివరి రోజుగా నిమజ్జనం చేయవలసి ఉంటుందన్నారు..ఎందుకంటే ఏడో తారీకు పౌర్ణమి గ్రహణం ఉంటుంది కాబట్టి హిందూ ధర్మ ప్రకారం అన్ని దేవాలయాలు మూసి ఉంటాయి.కావున నిమజ్జనానికి భక్తులు రాకుండా ఉంటే చాలా మంచిది అన్ని ఏర్పాట్లు కూడా ఆరో తేదీ అనంత చతుర దాసి రోజు వరకే ఉంటాయి.ఏడో తేదీ పత్తికొండలో ఎటువంటి సౌకర్యాలు ఉండవు ఇది గమనించవలసిందిగా కోరారు.ఈకార్యక్రమంలో వై శ్రీధర్,పసుపుల సందీప్ ముధిరాజ్,మల్లేష్ చారి,లంబాడీ వెంకటేష్,వేణుగోపాల్, విజయ్ యాదవ్,భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగులో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు పరచండి

## గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ .



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జూలై %-% 2025 నెలకు సంబంధించిన నేర సమీక్ష సమావేశం" నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గుంటూరు జిల్లాలో నమోదైన వివిధ నేరాలపై సమగ్రంగా సమీక్ష జరిపి, దర్యాప్తు మరియు నేర నియంత్రణ చర్యలపై పోలీస్ అధికారులకు ఎస్పీ ముఖ్య సూచనలు చేశారు.

నాన్ బెయిలబుల్ వారంట్లు ( ఎన్ బి డబ్ల్యు ఎస్) అమలు :- మాదక ద్రవ్యాల నేరాలు, మహిళలపై నేరాలు, శారీరక దాడులకు



సంబంధించిన కేసుల్లో పెండింగులో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు.

మిస్సింగ్ కేసులు :- తప్పిపోయిన వారి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి, కుటుంబాలకు న్యాయం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రధాన నేరాలు :- హత్యలు, అత్యాచారాలు, ఆస్తి సంబంధిత నేరాల కేసుల్లో దర్యాప్తును ప్రాధాన్యంగా తీసుకొని, నిర్దేశిత గడువు లోపల పూర్తి చేసి, ఛార్జ్షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు.

కొత్త నేర చట్టాల అమలు :- కొత్త నేర చట్టాల ప్రకారం నమోదు చేసిన/ప్రస్తావించిన కేసుల్లో 60 రోజులు, 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయడం తప్పనిసరి అని ఎస్పీ స్పష్టం చేశారు.

తెలుపు కాలర్ నేరాలు (వైట్ కాలర్ అఫెన్సెస్) :- మోసం, అధికార దుర్వినియోగం వంటి తెలుపు కాలర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్ డి పి ఎస్ చట్టం మాదక ద్రవ్యాల నేరాలు గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కేసుల్లో పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులపై (పి ఐ టి ఎన్ డి పి ఎస్ ) చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలి. (ఎన్ డి పి ఎస్) కేసుల్లో పెండింగ్లో ఉన్న అరెస్టులను పూర్తి చేయాలి. నిందితులపై నిరంతర నిఘా పెట్టి, వారి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, దర్యాప్తు బృందాలకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించి, నేర నియంత్రణ, దర్యాప్తులో శీఘ్రత, ప్రజల భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. జిల్లా నేర నియంత్రణ కొరకు ఎల్లప్పుడూ కట్టుదిట్టమైన



చర్యలు తీసుకుంటూ, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తూ, పోలీసుల పట్ల ప్రజలకు భరోసా కల్పించాలని సమావేశం ముగింపు సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు జీవీ. రమణమూర్తి గారు(అడ్మిన్), ఏ టి వి రవి కుమార్ గారు(లా-ఓ), డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అంకిత భావంతో పనిచేయాలి!...

### రేఖపల్లి పి.హెచ్.సి. ఆకస్మిక తనిఖీ!... వైద్యుల పనితీరు అద్భుతం!... పి.హెచ్.సి! సిబ్బంది మంచి కంటెంట్తో పని చేస్తున్నారు!... జిల్లా వైద్యాధికారి విశ్వేశ్వర రావు నాయుడు!...

వి.ఆర్.పురం, ఆగస్టు 29(నేటి శుభోదయం ప్రతినిధి)సీజనల్ వ్యాధులపట్ల రేఖపల్లి పి.హెచ్.సి, వైద్యులు డాక్టర్ అనిల్



కుమార్,సిబ్బంది మంచి కంటెంట్ తో పనిచేస్తున్నారని,జిల్లా వైద్యాధికారి విశ్వేశ్వర రావు నాయుడు,చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని( పి.హెచ్.సి,) ఆకస్మికంగా తనిఖీ చేశారు.జనరల్ వార్డు పరిశీలించి చిన్నపాప కు అందుతున్న



వైద్యసేవలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టాక్ రిజిస్టర్, జనరేటర్ రూం, రక్త పరీక్షా ల్యాబ్, పరిశీలించారు.డ్రెస్సింగ్ రూం



క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్,పనితీరు బాగుందని, సీజనల్ వ్యాధులపట్ల ఆయన తీసుకునే నివారణ చర్యలు, గ్రామాల్లో మెడికల్ క్యాంపులు,దోమల నివారణకై పారిశుధ్య కార్యక్రమాలు, దోమల



మందు పిచికారి,చేయడంలో డాక్టర్ అనిల్ కుమార్,తీసుకునే చొరవ, అద్భుతంగా ఉందన్నారు. సిబ్బంది చేస్తున్న సేవలు బాగున్నాయని, అన్నిరకాల సీజనల్ వ్యాధులకు మందులు రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోఉన్నాయని, టెస్టులు మలేరియా, టైఫాయిడ్, హెచ్.బి, ఉన్నాయని వివరించారు. ఇంకా మెరుగైన సేవలకోసం కోతుల గుట్టలో రిఫర్ చేస్తామని చెప్పారు.జిల్లాలో వైద్యాది కారుల.బదిలీలు జరుగుతున్నాయని త్వరలో కొత్త వైద్యులు రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని చెప్పారు.రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలతో పాటు టెక్నికల్ గా స్టాఫ్ పనితీరు చాలా బాగుందన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉండటంచాలా ఆనందంగా ఉందన్నారు.చిన్న పిల్లలను, గర్భిణీ స్త్రీలను,ముసలి వాళ్ళను,ముందు జాగ్రత్తగా కోతుల సురక్షితప్రాంతంలో ఉంచామని వివరించారు. బారీవర్షాలు,వరదలు అన్నవరం వాగుపై చప్టా వరదలో కొట్టుకుపోవడంతో రోగుల(ప్రజల) ఇబ్బందులు తీర్చడంకోసం పెద్దమట్టపల్లిలో వైద్య సేవలు 24 గంటలు అందుబాటులోకి తెచ్చామని వివరించారు.ఆసుపత్రి అన్నీ గదులు,మందులు, ఓ.పి,రూం, అన్నీ కలియతిరిగారు. ఇలాగే సేవలుచేయాలని సూచించారు.జిల్లా వైద్యాధికారి వెంట అడిషనల్ డి.ఏం.-హెచ్.వో పుల్లయ్య,రేఖపల్లి వైద్యులు అనిల్ కుమార్, మహిళా వైద్యురాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కారంపూడి

### ఘనంగా తెలుగు భాష దినోత్సవ సంబరాలు. తెలుగు వెలగాలి, తెలుగు భాష వర్ధిల్లాల్లి



**(నేటి శుభోదయ):** పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో గల సెయింట్ జాన్స్ స్కూల్ ఆవరణములో ఏర్పాటుచేసిన . తెలుగు భాషా ఉద్యమ కర్త గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని స్కూల్లో



ఘనంగా ఆయన జయంతిని జరిపారు ఈ సందర్భంగా ఫాదర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి తెలుగు భాష తెలుగులో ఉన్న



మాధుర్యాన్ని తెలుగు భాష అంటే తల్లిదనం అని ఆయన వివరించారు తెలుగు భాషా వికాసానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు... తెలియజేశారు ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ ఫాదర్, ప్రిన్సిపాల్ అధ్యాపకులు అధ్యాపకురాండ్లు పిల్లలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా తెలుగు భాషాదినోత్సవం



నేటి శుభోదయ 29 ఆగస్టు పలనాడు జిల్లా కారంపూడి : స్థానిక మండల కేంద్రమైన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ కారంపూడి నందు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషాదినోత్సవమును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.పుల్లమ్మ గారితో పాటూ పాఠశాల సిబ్బంది పిల్లలకు తెలుగు భాష ఔన్నత్యం గురించి వివరించడం జరిగింది.తదుపరి ప్రముఖ బాలసాహితీవేత్త బి.మాన్ సింగ్ నాయక్ మాట్లాడుతు వ్యావహారిక భాష సాధించడంలో పాల్గొన్న ప్రముఖుల గురించి పిల్లలకు చక్కగా వివరించారు.చివరకు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పద్యాల పోటీలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీపై విద్యార్థినిలకు అవగాహన




వట్టిచెరుకూరు, ( నేటి శుభోదయ బ్యూరోగుంటూరు): క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ పై మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినిలకు గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు పాల్గొని మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అమరావతి క్వాంటం వ్యాలీ ప్రోగ్రాంకు మద్దతుగా క్వాంటం కంప్యూటింగ్ ఇంటర్నల్ హ్యాక్థాన్ విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థినిలలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనాత్మక



ఆలోచనలు, మరియు భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అత్యంత అధునాతన సాంకేతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేశారు అందులో మన విద్యార్థులు పాల్గొని కళాశాల పేరుతో పాటు వారి కెరీర్ కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అడిసిన్ఫోటెక్ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ అమెరికాలో క్వాంటం కంప్యూటింగ్ హవా ఇప్పుడే ప్రారంభమైందన్నారు. ప్రతి విద్యార్థిని ఈ అవకాశం వినియోగించుకొని సాంకేతికంగా ఎదగాలని సూచించారు. ఈ హ్యాక్ థాన్లో విద్యార్థినిలు క్వాంటం అల్గారిథమ్స్, క్వాంటం మిషన్ లెర్నింగ్, క్రిప్టోగ్రఫీ మరియు క్వాంటం సిమ్యులేషన్స్ లాంటివి విభజనలో ప్రాజెక్టులను రూపొందించారు. అమరావతి క్వాంటం వ్యాలీ కార్యక్రమం యొక్క లక్ష్యం ఆంధ్రప్రదేశ్ ను క్వాంటం పరిశోధన మరియు అభివృద్ధిలో కేంద్రంలో మరిస్తే అందులో మలినేని తొలి అడుగు వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 25 జట్లు పాల్గొన్నారు. జ్యూరీ సభ్యులు ప్రాజెక్టులన్నింటినీ పరిశీలించి ఐదు జట్టులను విజేతలుగా ప్రకటించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ డీన్ పి.రమేష్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.రామస్వామి, ఇతర విభాగాతిపతులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి వేద గోకులంలో గ్రాస్ అందజేత



వైరా,నేటి శుభోదయ ::: వైరా లో శ్రీ సత్యసాయి సేవా సంస్థ లఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్య సాయి వేద గోకులంలో రెండు నెలలు కు సరిపడే గడ్డిని ఘాట్ సర్వీస్ కోఆర్డినేటర్ లయన్ కన్యధారి వానుమాయమ్మ దంపతులు గురువారం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి వేద గోకులం ఆచార్యులు అభినందించారు. దాతలు ద్వారా గోశాలకు సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు సీత తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ క్రీడా దినోత్సవం సందర్బంగా షూటర్ మారియాను అభినందించించిన కమీషనర్ అఫ్ పోలీసు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా కూసుమంచి కి చెందిన, రైఫిల్ షూటింగ్ యువ క్రీడాకారిణి, ఐ పి యస్ సి గోల్డ్ మెడలిస్ట్, ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డు గ్రహీత, కుమారీ మారియా ని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తన కార్యాలయం లో శాలువాతో సత్కరించారు. మారియా పది మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ క్రీడలో, ఇండియా టీమ్ సెలక్షన్ ట్రయల్స్ లో అర్హత సాధించి జిల్లా, రాష్ట్ర మరియు దేశ ప్రతిష్టను పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ, జర్నలిస్ట్ జానీపాషా మారియా తండ్రి మహమ్మద్ ఖదీర్ సోదరుడు ఎహెసాన్ పాల్గొన్నారు.

## ఉత్తమ క్రీడాకారిణి అవార్డు గ్రహీత గద్దల సిరి



నేటి శుభోదయ ప్రతినిధి ఖమ్మం: జాతీయ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రీడా సంబరాల్లో భాగంగా ఈరోజు సర్దార్ పటేల్ స్టేడియంనందు జరిగిన జ్ఞాన్ చంద్ స్మారక పూర్వకంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో టేబుల్ టెన్నిస్ క్రీడల నందు రాష్ట్ర మరియు జాతీయ స్థాయి టోర్నమెంట్ లలో పాల్గొంటూ,అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ ఉన్నత స్థితి కి చేరిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి గద్దల సిరి కి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తమ క్రీడాకారిణి అవార్డు అందజేశారు. ఖమ్మం సాహితీ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యనభిసిస్తూ క్రీడలలో రాణిస్తున్న సిరి నీ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా క్రీడల అధికారి సునీల్ కుమార్ రెడ్డి,జిల్లా విద్యాశాఖాధికారి రవిబాబు సిరి కి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ముమ్మందు ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాక్షించారు. ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ కటికల క్రిస్టాఫర్ బాబు, జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయ్, జిల్లా సెక్రెటరీ మరియు కోచ్ సాంబమూర్తి, యస్ బి ఐ రీజనల్ మేనేజర్ రాజశేఖర్,యస్ బి ఐ మేనేజర్ ఇబ్రాహీం క్రీడాకారిణి సిరిని అభినందించారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "తెలుగు భాషా దినోత్సవం" మరియు "జాతీయ క్రీడా దినోత్సవం




కాకినాడ జిల్లా, జగ్గంపేట ఆగష్టు 29 నేటి శుభోదయ: జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ సిహెచ్ బాలరాజు.ఆధ్వర్యంలో ఘనంగా "తెలుగు భాషా దినోత్సవం" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు రామ్మూర్తి.చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించడం జరిగింది. ఈ సంధర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వాడుక భాష ఉద్యమానికి ఆద్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి జయంతి సంధార్భంగా నేడు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు కళాశాల తెలుగు ఆధాపకులు డా.డి.సత్యలత మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని, తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులను నేడు తలుచుకోవడం ద్వారా అమ్మభాషకు సేవ చేసిన పెద్దలకు కృతజ్ఞతలు చెబుదాం, వారి అడుగుజాడల్లో నడుస్తూ మన భాషను సుసంపన్నం చేసుకుందాం అని, తెలుగు భాష ఔన్నత్యాన్ని ముందు తరాలకు అందించే బృహద్ భాధ్యతను మనం తీసుకుందాం అదే వారికి మనమిచ్చే ఘననివాళి అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పుర్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీ, చిత్రలేఖనం, పద్య పఠనం మరియు క్విజ్ పోటీలను నిర్వహించారు.జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వైస్ ప్రిన్సిపల్.సిహెచ్ బాలరాజు ఆద్వర్యంలో "జాతీయ క్రీడా దినోత్సవం" నిర్వహించడం జరిగింది. ఈ సంధార్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన దేశ క్రీడా జెండాను విశ్వ ఒలింపిక్స్ క్రీడా వేదికగా మూడుసార్లు జయకేతనం ఎగురవేసిన అత్యుత్తమ హాకీ క్రీడాకారుడు పద్మభూషణుడు మేజర్ ధ్యాన్ చంద్ జయతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామని తెలియజేశారు. క్రీడలతో వ్యక్తిగతంగా శారీరక, మానసిక ఆరోగ్యం, శారీరక చురుకుదనం, ఆత్మవిశ్వాసాలను పెంచుటలో ఆటలు దోహదపడతాయని తెలిపారు. నేటి స్మార్ట్ చదువులకు తోడుగా క్రీడలు కూడా తోడైతే పిల్లల సమగ్రాభివృద్ధి సుసాధ్యం అవుతుందని, మన విద్యలో క్రీడలు ప్రధాన భాగం కావాలని, ఆటలు కూడా ఉద్యోగాలను పొందడానికి మార్గమని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డా.పి.వి.వి. సత్యా నారాయణ, మరియు తెలుగు ఆద్యాపకులు, డా. డి.సత్యలత, గణిత ఆధ్యాపకులు సి. హెచ్. ఝాన్సీరాణి , కామర్స్ ఆద్యాపకులు పి.పద్మ శేఖర్ మరియు కామర్స్ ఆద్యాపకులు కె. వెంకట రావు, కంప్యూటర్ అధ్యాపకులు వి.దేవి ప్రసన్న, జువాలజీ ఆధ్యాపకులు పి.శ్రీనివాస రావు , హిస్టరీ ఆద్యాపకులు ఆర్. శ్రీను, బొటాని అధ్యాపకులు వై.నవీన ఇతర అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ ఇండియా తరపున రిప్రెజెంట్ చేయాలి

### జాతీయ క్రీడా దినోత్సవం సందర్బంగా రైఫిల్ షూటర్ మారియాను అభినందించించిన సయ్యద్ సాదిక్ అలి



ఖమ్మం, నేటి శుభోదయ :::రైఫిల్ షూటింగ్ క్రీడా విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ ఇండియా తరపున రిప్రెజెంట్ చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రైఫిల్ షూటర్ మారియాను ఆయన అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఖమ్మం జిల్లా కూసుమంచి కి చెందిన, రైఫిల్ షూటింగ్ యువ క్రీడాకారిణి, ఐ. పి. యస్. సి. గోల్డ్ మెడలిస్ట్, ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డు గ్రహీత, కుమారీ మారియా అద్భుత క్రీడా ప్రతిభను, అమె కృషి, పట్టుదలను ప్రశంసించారు. మారియా పది మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ క్రీడలో, ఇండియా టీమ్ సెలక్షన్ ట్రయల్స్ లో అర్హత సాధించి జిల్లా, రాష్ట్ర, దేశ ప్రతిష్టను పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ జానీపాషా, మారియా తండ్రి మహమ్మద్ ఖదీర్, సోదరుడు ఎహెసాన్ తదితరులు పాల్గొన్నారు.

## వరదతీవ్రతవల్ల!వర్ష భావ ప్రభావంవల్ల గోదావరి అంచనాలు అటు! ఇటుగా! ఉంటాయి!....

### జాగ్రత్తలు పాటించాలి!.... ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు అధికారి!....



వి.ఆర్.పురం,ఆగస్టు 29(నేటి శుభోదయ ప్రతినిధి): వరద తీవ్రతవల్ల,వర్షా భావ ప్రభావంవల్ల గోదావరి, అటు ఇటూగా!భద్రాచలం గోదావరి నది వద్ద 29 తారీకున మధ్యాహ్నం 1 గంటకు 38.20 అడుగులు ఉన్నది. ప్రస్తుతంగోదావరి పెరుగుతూ ఈ రోజు లేదా రేపు ఉదయం మూడవ ప్రమాద హెచ్చరిక వరకు గోదావరి పెరుగుతుందని,సి డబ్ల్యు.సి, అంచనావేస్తున్నారు. ప్రస్తుతం చింతూరు నందు శబరివాటర్ కూడా నెమ్మదిగాతగ్గ ముఖం పట్టిందని ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ, చింతూరుతెలిపినారు.ఈ సమాచారం వరద తీవ్రత,వర్షం తీవ్రతనుబట్టి మారవచ్చునని తెలిపారు. చింతూరు, ఐ.టి.డి.ఏ, నందు వరద కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశామని వివరించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముంపుకు గురికాని ప్రాంతాలకు ప్రజలువీలైనంత త్వరగా వెళ్లాలి అని ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ, చింతూరు పేర్కొన్నారు. ఓపెన్ ఏరియాలో తరలివెళ్ళే ప్రజలకు దోమతెరలు, డీజిల్, నిత్యావసర సరుకులు వంటివి ఏర్పాటు చేయటం జరుగుతుందని చెప్పారు.అవసరం ఉన్న రోడ్ బ్లాక్ పాయింట్ నందు కంట్రీ బోట్స్ లేదా ట్రాక్టర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు.మన చింతూరు డివిజన్లో ప్రస్తుతం

1) కొండరాజు పేట నుండి టేకులబోర్ రోడ్
2) చింతూరు "టూ" ముకునురు రోడ్
3) చింతూరు "టూ" చుట్టూరు రోడ్
4) నిమ్మలగుడెం టూ కూయుగూరు రోడ్
5) జల్లివారిగూడెం వాగు
6) ఉమ్మడివరం "టూ" అన్నవరం రోడ్.
7) రామవరం "టూ" రామవరం పాడు రోడ్
8) తుష్టి వారి గూడెం "టూ" రామవరం
9) అడవి వెంకన్న గూడెం "టూ" రామవరం రోడ్డు,

పై పేర్కొన్న రోడ్లు బ్లాక్ అవటం జరిగినది. ప్రజలు అత్యవసరం అనుకుంటే తప్ప మిగిలిన సమయాల్లో ప్రయాణం చేయకపోవటం మంచిది అని ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ, చింతూరుసూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సబ్ కలెక్టర్ కంట్రోల్ రూమ్ లేదా సదరు తహసీల్దార్ కార్యాలయం కంట్రోల్ రూమ్ ను సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు.

1) సబ్ కలెక్టర్ కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ నంబర్స్ 9490026397,8121729228 - 2) కూనవరం కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ నెంబర్ 9652814712 -3) వీఆర్ పురం కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ నెంబర్ 8008100892 -4) చింతూరు కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ నెంబర్ 9492527695 -5) ఏటపక కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ నెంబర్ 8332085268 ఎట్టిపరిస్థితుల్లోనూ వరద ప్రవాహం లోకి వెళ్ళొద్దని హెచ్చరికలు చేశారు.

## కేంద్రం వివక్ష వల్లే ప్రస్తుతం యూరియా కొరత ఏర్పడింది

### కప్పాటి పాండురంగా రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో...శుక్రవారం ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ,ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్,ఏకుల మహేందర్ కురుమ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అసమర్థతో యూరుయా దిగుమతి కాలేదు . రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోరంగా వైఫ్యలం చెందిదని, దీనిని అవకాశంగా తీసుకుని బిఆర్ఎస్ నాయకులు కేంద్ర అసమర్థతను ప్రశ్నించకుండా. రైతులను రెచ్చగొట్టేలా బిజేపితో కుమ్మకై అవగాహన లేకుండా కాంగ్రెస్ ను నిందించడం ప్రజలను రెచ్చగొట్టడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లిందని వారు అన్నారు. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రజా ప్రభుత్వం ద్వారా పంపిణీ జరిగింది. ఆగస్టు వరకు కేంద్రం రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఆర్ఎఫ్ సిఎల్ రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (రామగుండము ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్) లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా చాల రాష్ట్రాలలో యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు కలసి బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారు.' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి నెల నుంచి ప్రతి నెలా కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాతో ఈ విషయంపై చర్చించారని, రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు కూడా ఈ సమస్యను లేవనెత్తుతూనే ఉన్నారు పార్లమెంట్ లో కూడా అందులన కూడా చేసారన్న విషయం తెలంగాణాతో పాటు దేశ ప్రజలకు తెలిసునని రైతులకు రెచ్చగొట్టి రాజకీయంగా వునికుని కాపాడుకుందామనే చిల్లర ప్రయత్నాలు మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. గతంలో రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామన్న హామి ఏమైంది. గతంలో రైతులు సబితా ఇంద్రారెడ్డిని అడ్డుకుని గేరావు చేసిన సంఘటనలను, ఖమ్మం రైతులకు బేడీలు వేసి స్టేషనలో పెట్టి, రోజుల కొద్ది పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయించిన రోజులు సబితా ఇంద్రారెడ్డి మరిచినట్టున్నారు. అని పాండురంగా రెడ్డి అన్నారు. కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

## స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెంద్యాల బ్రహ్మయ్య. యాచారం పంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామాలు గాండ్ల గూడ, మొగుళ్ళ వంపు, పంచాయతీ సెక్రెటరీ వినతి పత్రం అందజేత.




ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 29: శుక్రవారం యాచారం మండల కేంద్రంలో పెంద్యాల బ్రహ్మయ్య మాట్లాడుతూ,భారతకమ్యూనిష్టు పార్టీ మార్క్సిస్టు యాచారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కోరుతూ, గ్రామం లోనికోతులు, ఊరుకుక్కల సమస్యలతో కంటికి నిద్ర లేనట్టి పరిస్థితి వాటి వెంటనే తోలగించాలి,ఇది వర్ష కాలం సీజన్ కనుక దోమల మందు గ్రామ%శీ%లనిఅన్ని వార్డు లలో మొత్తం పిచికారి కొట్టించాలి,యాచారం గ్రామ పంచాయతీ పరిధిలోన పండ్లు,కూరగాయలు, పూల మార్కెట్ లకు ఒకే చోట స్థలం ఏర్పాటు చేయాలి,యాచారం గ్రామ పంచాయతీ లోని అన్ని వార్డు లలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రతి గల్లీలలో వేయాలి,పశువులకు మూగ జీవాల కు గతంలో నిర్మించిన నీటి తోట్లలల్లో నీరు నింపాలి.యాచారం గ్రామ బస్ బస్టాండ్ లో సి సి రోడ్డు నిర్మాణం చేపాట్టాలి.యాచారం అంబేద్కర్ చౌరస్తా పరిధి లోన రెండు పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలి.యాచారం గ్రామ పంచాయతీ పరిధిలోన వలస కార్మికులకు , మరియు కార్మికుల కోసం అడ్డా స్థలం కేటాయించాలి.యాచారం గ్రామ పంచాయతీ పరిధిలోన నిరుపయోగంగా ఉన్న ఎస్సీ కార్పొరేషన్ దుకాణాలను టేండర్ ద్వారా షాపులు నడిపించాలి.ప్రభుత్వ హాస్పిటల్ లోన 24గంటలు డాక్టర్లు, నర్సులు ,అందుబాటులో వుండాలి.పేదలకుఇందిరమ్మ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని.యాచారంగ్రామ పంచాయతీ పరిధిలోని సాగర్ హైవే రోడ్డు కు గలహైస్కూల్ ప్రహరీ లో షాపింగ్ మాల్స్ కాంప్లెక్స్ లు నిర్మించాలి.యాచారంగ్రామ పంచాయతీ పరిధిలోని వెంచర్స్ లలో కేటాయించిన స్థలాలను ఫినిషింగ్ వేసి కబ్జాలు నుండి కాపాడాలి.ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల భూముల డొంకలను, బాటలలోని చెట్లుకోట్టి,మట్టి వేసి, రాళ్ళు తో వేగించాలి. యాచారం గ్రామ పంచాయతీ ప్రజలకు, వారి పిల్లలకు క్రీడా స్థలం కేటాయించాలి,ఈకార్యక్రమంలో యాచారం గ్రామ శాఖ కార్యదర్శి తెలుగ మళ్ళ యాదగిరి. పార్టీ సభ్యులు డివికే రమేష్, కిష్టయ్య, రాములు, రాజు, ఐలయ్య, జంగయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య విక్రమార్క ఆదిత్య జన్మదిన వేడుకలు



ఏన్కూర్, నేటి శుభోదయం:: తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కుమారుడు మల్లు సూర్య విక్రమార్క ఆదిత్య జన్మదిన వేడుకలు ఏనుకూరు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏన్కూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి రాములు లతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... సూర్య విక్రమార్క ఆదిత్య తండ్రి బాటలో పయనించి పేద



ప్రజలకు తమ వంతుగా సహాయ కార్యక్రమంలో పాల్గొని అంచలంచెలుగా ఎదగాలని,ఉన్నంత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. ప్రజాహిత సేవా లో పాలు పంచుకొని ప్రజల ప్రేమ,అభిమానం పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, శోభన్ నాయక్, గిద్దగిరి సత్యనారాయణ, సామెల్, సురేష్, నిమ్మల నరేందర్ ,చందమామ నర్సింహారావు, పంతగాని నరేష్, సాయి రోహిత్, వెంకటేష్, నన్నే ఖాన్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలు



వైరా, నేటి శుభోదయ ::: వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, ఇజ్జగని సత్యం(నిప్పు) ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తనయుడు మాలోత్ విఘ్నేష్ నాయక్ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. అనంతరం రోగులకు పండ్లు అందించారు. మాలోత్ విఘ్నేష్ నాయక్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు మల్లు సూర్య విక్రమాదిత్య కు ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని, రానున్న రోజుల్లో ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని పదవులను అందుకోవాలని కోరుకుంటూ మరొక్కసారి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమంత్, పల్లపు కొండలు, హరినాథ్, సీతారాములు, యువజన నాయకు, వీరబాబు ఖాన్,దినేష్, పర్సా శీను, గురు, ఖాన్ తదితర పాల్గొన్నారు.



## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరోల్ గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ నెల 28 న ప్రదర్శించామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ చేశామన్నారు. అసెంబ్లీ ఓటర్లను వార్డుల వారిగా గ్రామ పంచాయతీ ఎలక్టోరోల్ పై తిరిగి కూర్పుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోగా సంబంధిత ఎంపిడివో కు సమర్పించాలన్నారు. ఇట్టి అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి, సెప్టెంబర్ 2 న వార్డుల వారిగా గ్రామ పంచాయతీ తుది ఫోటో ఎలక్టోరల్ రోల్స్ పబ్లికేషన్ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు గాను 5 వేల 214 వార్డులు




ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. 8 లక్షల 2 వేల 690 ఓటర్లకు 5 వేల 214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ నెల 30 న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్, బహుజన సమాజ్ పార్టీ నుండి మిట్టపల్లి కిషోర్, బిజెపి నుండి జి. విద్యాసాగర్ రావు, వై. రాఘవ రావు, సిపిఐ(ఎం) నుండి బండి రావెలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఏ. గోపాల్ రావు, ఎస్. రాజయ్య, భారత రాష్ట్ర సమితి నుండి బి. తిరుమల రావు, బెల్లం వేణుగోపాల్, బంక మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నుండి కె. కరుణాకర్, ఎం. లహరి, సీపీఐ నుండి ఎం. శ్రీనివాసరావు, ఎస్. నరసింహ రావు, సిపిఐ(ఎంఎల్) ప్రతినిధి ఝాన్సీ లక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు గణపతికి పూజలు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 29: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు



గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథునికి శుక్రవారం యూత్ సభ్యులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా గణనాథునికి వినాయక చవితి వేడుకలు జరుపుకుంటామని యూత్ సభ్యులు తెలిపారు. భక్తి శ్రద్ధలతో భక్తి పాటలు భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజార్ బిక్షపతి.యూత్ సభ్యులు సతీష్. రమేష్. ఆంజనేయులు. శ్రీకర్ గౌడ్ ప్రవీణ్. శంకర్. సాయి. సృజయ్ గౌడ్ మహేందర్. శ్రీనివాస్. రాకేష్. మహేష్. తదితరులు పాల్గొన్నారు

# పత్తి పంట పరిశీలన



ముత్తారం:నేటి శుభోదయ-29: ముత్తారం మండలంలోని పత్తి పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి అనూష పరిశీలించారు.ఈ సందర్భంగా వారు పత్తి పంటపై రైతులకు సూచనలు చేశారు.గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు పత్తి పంటలో ఎక్కడైనా నీరు ఆగినట్టయితే మురుగునీటిని బయటికి పంపాలని,వేరు తెగులు రాకుండా కాపర్ ఆఫ్ సిక్లోరైడ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి మొక్కలు మొదలలో నేలపై పోయాలని,అదేవిధంగా నీటిలో కరిగే మల్టీకే 13-0-45 ని ఐదు నుంచి పది గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి మొక్కలకు పిచికారి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మనీషా రైతులు పాల్గొన్నారు

## మట్టి వినాయకుని పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం




కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుని పూజిద్దామనిక ప్రధానోపాధ్యాయులు బి వెంకట్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. కేశంపేట మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో విద్యార్థులచే మట్టి వినాయకుని ప్రతిష్ఠించారు. మూడవరోజు



లంబోదరుడుగా ఎనిమిదో తరగతి విద్యార్థులచే పూజలు నిర్వహించి, అందరికీ తీర్థ ప్రసాదములు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. మట్టి గణపతినే పూజిం చాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన రంగు రంగుల గణపతి ప్రతిమలు, రసాయన రంగులతో చేసిన విగ్రహాలతోపర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని గుర్తుచేశారు ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాలతో చలవనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లు బ్లాక్ పాయింట్ లో బోట్స్ ఏర్పాటు చేశాం!...

### అప్రమత్తంగా ఉండాలని మైక్ ప్రచారం చేస్తున్నాం!...

### తహసిల్దార్ సరస్వతి!...



వి.ఆర్.పురం, ఆగస్టు 29(నేటి శుభోదయ ప్రతినిధి): గోదావరి నది అంతకంతకు పెరుగుతున్న వేళ రోడ్డు బ్లాక్ అయిన గ్రామాల్లో కంట్రీ బోట్స్ ఏర్పాటు చేశామని, లోతట్టు ప్రాంతాల్లో మైక్ ప్రచారం చేస్తున్నామని, తహసీల్దార్ సరస్వతి, స్పష్టంచేశారు. శుక్రవారం తహసిల్దార్ సరస్వతి, మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి బారీగా వరద రావడం భద్రాచలం దగ్గర అంతకంతకు గోదావరి పెరుగుతుందని లోతట్టు గ్రామాల ప్రజలకు మైక్ ప్రచారం ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తత చేస్తున్నామన్నారు. ఇటు ఒరిస్సా, ఛత్తీస్గఢ్,రాష్ట్రం భారీ వర్షాలు కురుస్తున్నాయని,దాని ప్రభావంతో





అంచనాలకు మించి వరదలు పెరుగుతున్న వేళ జాగ్రత్తగాఉండాలన్నారు. అల్లూరి సీతారామరాజు, జిల్లా మన్యంలో వర్షాలు కురుస్తున్నాయని వివరించారు. కన్నాయిగూడెం,చింతరేవుపల్లి, రామవరం, రామవరం పాడు,జల్లివారిగూడెం, ఏ.వి.గూడెం, తుష్టివారిగూడెం, వడ్డిగూడెం, శ్రీరామగిరి, పోచవరం,ఉప్పూరు, తదితర గ్రామాల్లో హై అలెర్ట్ చేశామని,వివరించారు. 57 అడుగులు రావచ్చని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పై అధికారులుతోసూచనలతో సిబ్బందిని సమన్వయంచేసుకొని ప్రజలనుఅప్రమత్తం చేస్తున్నామని వివరించారు. ఎక్కడికక్కడ సిబ్బంది పనిలో ఉన్నారని తెలిపారు.

## ముత్తారంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



ముత్తారం:నేటి శుభోదయ:29: ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన శుక్రవారం పురస్కరించుకొని కాసర్ల గడ్డ బస్టాండ్ వద్ద శ్రీ విఘ్నేశ్వర రామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వర స్వామి మండపంలో కుంకుమ పూజ కార్యక్రమం వేద బ్రాహ్మణులచే వైభవోపేతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్ష కిట్లు

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు వినియోగించాలి

### పేదల పక్షపాతిగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుంది

### కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కాటమయ్య కిట్లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ప్రమాదాల నివారణ కొరకు కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార



పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు, శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి (80) మంది లబ్ధిదారులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షక కిట్లను అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా





కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈత చెట్లు ఎక్కే సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా కాటమయ్య రక్షక కిట్లను తయారుచేయడం జరిగిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గీత కార్మికుల సమస్యల తొలగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 80 మంది గౌడ సోదరులకు కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో గౌడ సోదరులు అనేక మార్లు కల్లు తీసే సమయంలో ప్రమాదాలకు గురై కాళ్ళు, చేతులు విరగటం, మరణించిన దుర్ఘటనలు సంభవించాయని, చిన్నతనం నుంచి జగిత్యాల జిల్లాలో పెరిగిన తాను ఇటువంటి సంఘటనలు చూశానని అన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి తయారు చేసిన కాటమయ్య రక్షక కిట్లు కల్లు గీత కార్మికులు పూర్తిస్థాయిలో వినియోగించుకుని ప్రమాదాల నుంచి బయటపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపం

### రోడ్డు వేసిన కొద్ది కాలానికే పగుళ్లు, గుంతలు

### సిమెంట్ కల్పిన డస్ట్, చిప్స్ తో పూడ్చి వేత

### అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం

### నిధులు దుర్వినియోగం స్థానికుల ఆగ్రహం



ఖమ్మం, కారేపల్లి, నేటి శుభోదయ ::: రహదారుల నిర్మాణం, మరమ్మత్తు పనులకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నా కాంట్రాక్టర్లు, అధికారుల నిర్వాకం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టకపోవడంతో నిర్మించిన నెల రోజులోపే రోడ్డు శిధిలమవు తున్నాదని పలువురు ఆరోపిస్తున్నారు. పల్లె ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేసి రోడ్ల నిర్మాణం చేస్తుంటే అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వైఖరి కారణంగా రోడ్లు



నిర్మించిన నెల రోజులోపే మట్టి కంకర తేలుతూ దర్శన మిస్తున్నాయి. పల్లెల అభివృద్ధి కోసం చేపడుతున్న పనులు లోపభూయిష్టంగా ఉంటున్నాయి. ఏ ఒక్కపనిలో కూడా నాణ్యత లేకపోగా మంజూరైన నిధుల్లో సగం కూడా ఖర్చు చేయకుండా, తమ జేబుల్లోకి మళ్లించుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. కాంట్రాక్టర్ల నుంచి అధికారులు పర్సంటైజ్‌ల రూపంలో ముడుపులు పుచ్చుకుంటూ నాణ్యత విషయాన్ని గాలికి వదిలేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు వేసిన నెల రోజులలోపే గుంతలు ఏర్పడి, కంకర తేలడంతో అవినీతి ఏ మేరకు రాజ్యమేలు తుందనేది స్పష్టమవుతుంది. నెల గడవకముందే రోడ్డు దెబ్బతినడాన్ని చూస్తుంటే ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యం ఏ మేరకు ఉందో అర్థమవుతుంది. కారేపల్లి మండలంలో వేసిన బిటి రోడ్ నిర్మాణ పనులు అధికారులు, కాంట్రాక్టర్ల చేతివాటానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కారేపల్లి మండల కేంద్రం నుండి



పేరేపల్లి వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎస్టీ ఎస్డీఎఫ్ నిధుల నుంచి 6 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేసినప్పటికీ అధికారుల పర్యవేక్షణ లోపం ఆసరాగా చేసుకొని కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా బీటీ రోడ్డును నిర్మించారు. తులిసియా తండా, రావొజి తండా, పేరేపల్లి గ్రామల సమీపంలో రోడ్డు వేసిన నెల రోజులు గడవకముందే రోడ్డు పై వేసిన బిటీ మొత్తం తేలిపోయి గుంతలు ఏర్పడి, కంకర, మట్టి రోడ్డు పై కనపడుతున్నాయి. రోడ్లు నిర్మించి నెల రోజులు కాకా ముందే రోడ్డు పై గుంతలు ఏర్పడి, కంకర మట్టి తేలడంతో గ్రామస్తులు నాణ్యత పై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తుంటే కాంట్రాక్టర్ మాత్రం నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలి ఇష్టానుసారంగా కాసుల కోసం కక్కుర్తి పడి నాసిరకంగా రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు పనులను ప్రారంభించిన తర్వాత గ్రావెల్ వేయాల్సిన సమయంలో సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి కానీ అధికారుల నిర్లక్ష్యంతో పర్యవేక్షణ చేయకపోవడంతో, నాణ్యత కలిగిన గ్రావెల్స్ వాడాల్సి ఉండగా అవేవీ లేకుండా పక్కన ఉన్న మట్టిన్ని పోసి రోలింగ్ చేస్తున్నారు. దాని పై కంకర వేసి సన్నని కంకర చిప్స్ కంకరని పోసేస్తున్నారు. కంకర పోసిన అనంతరం



వాటర్ క్యూరింగ్ చేసి రోడ్ రోలర్ తో తొక్కించాల్సి ఉండగా నామమాత్రంగా రోడ్డు పై రోలార్ తో తొక్కించి పనులను చేయిస్తున్నారు. నామమాత్రంగా రోలింగ్ చేసి కాంట్రాక్టర్లు కాసులకు కక్కుర్తి పడి నాసిరకం కంకరని వాడుతున్నారు. బీటీ రోడ్డు నిర్మాణం చేసే సమయంలో రోడ్లకు షోల్డర్స్ మట్టి పోసి కంకర వేసి రోలింగ్ చేసిన తర్వాత శుభ్రంగా చేసి డాంబర్ చల్లి బిటీ రోడ్డును వేయాల్సి ఉండగా ఇవేమీ పట్టించుకోకుండా కాంట్రాక్టర్లు అధికారులు ఇష్టానుసారంగా రోడ్లను నిర్మించడంతో అవి నాణ్యత లేకుండా నిర్మించిన కొద్ది రోజులకే రోడ్డు పై కంకర మట్టి తేలుతున్నాయి. రోడ్డు పై గుంతలు ఏర్పడి, కంకరా తేలడంతో వాటిపై సిమెంట్ కల్పిన డస్ట్, చిప్స్ తో పూడ్చి సదరు కాంట్రాక్టు, అధికారులు చక్కదిద్దే ప్రయత్నం చేశారు. రాబోయే వర్ష కాలంలో భారీ మొత్తంలో వర్షాలు కురిస్తే రోడ్డు పరిస్థితి ఎందని స్థానికులు విచారణ వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి నాణ్యతలేని రోడ్డు వేసిన కాంట్రాక్టు పై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ఉన్నంత స్థాయి అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## డొల్లతనంగా డీఎస్సీ జాతర!!

### వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య

### మెగా డీఎస్సీ కాదు - దగా డీఎస్సీ

### డీఎస్సీ 2025 సెలెక్షన్ లిస్టు విడుదల చేయాలని డిమాండ్

# పారదర్శకతకు పాతర!

నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: కూటమి పాలన అంతా "పైన పటారం - లోన లొటారం" అన్న చందంగా మారిందని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య మండిపడ్డారు. పారదర్శకతకు పాతర వేసి డొల్లతనంగా జరుపుతున్న డీఎస్సీ - 2025 జాతరే అందుకు నిదర్శనమని ఆయన నిందించారు. విద్యా మంత్రి లోకేష్ చెప్పినట్లు ఇది మెగా డీఎస్సీ కాదనీ.. దగా డీఎస్సీ అనీ.. ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వానికి నిజంగా కనుక చిత్తశుద్ధే ఉంటే సెలక్షన్ లిస్టును తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో పానుగంటి చైతన్య మాట్లాడుతూ, డీఎస్సీ అంశంపై కూటమి ప్రభుత్వం మొదటి నుంచి మోసపూరితంగానే వ్యవహరిస్తోందని విమర్శించారు. భోగస్ మాటలతో కాలక్షేపం చేస్తూ డీఎస్సీ అభ్యర్థులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని ఆరోపించారు. మొత్తం 16,347 పోస్టులకు గాను కేవలం పది వేల మందికి



మాత్రమే ఆన్‌లైన్‌లో కాల్ లెటర్లు పంపిందని.. వాటిలో కొందరు అభ్యర్థుల లాగిన్‌లో కాల్ లెటర్లను రాత్రికి రాత్రే మాయం చేసి, మరికొందరి కాల్ లెటర్లు చెల్లవంటూ వెరిఫికేషన్ కేంద్రాల నుంచి వెనక్కి పంపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తెరచాటు భాగోతం ఏదీ లేనట్లయితే డీఎస్సీ 2025 ఎంపికకు సంబంధించి అర్హత పొందినటువంటి అభ్యర్థుల జాబితాను ఎందుకు గోప్యంగా ఉంచారని.. కాల్ లెటర్లు ఎందుకు మాయం చేశారని.. పానుగంటి చైతన్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కావాలనే ఇలా గందరగోళం సృష్టించి తమకు కావాల్సిన వారికి గుట్టుగా పోస్టులు కట్టబెట్టే కుట్ర ఇదని ఆయన తేల్చి చెప్పారు. ఇదిలా ఉంటే మరోవైపు ఓపెన్ కేటగిరీలో సెలెక్ట్ అయిన వారిని కూడా రిజర్వుడ్ కేటగిరీలో చూపించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని ఆరోపించారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఇప్పటికైనా అర్హత సాధించిన వారి జాబితాతో పాటు కేటగిరి వారీగా కటాఫ్ మార్కులు విడుదల చేయాలని పానుగంటి చైతన్య డిమాండ్ చేశారు. అభ్యర్థులు అప్లికేషన్ పెట్టుకునే సందర్భంలో పోస్టుల ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ విషయంలో పొరపాటున కానీ లేక అవగాహనా రాహిత్యం వలన కానీ లోయర్ క్యాడర్ పోస్టు ముందు పెట్టి తర్వాత హయ్యర్ క్యాడర్ పోస్టు పెట్టినటువంటి పరిస్థితులు ఉన్నట్లైతే వారికి ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ ఆప్షన్ పెట్టుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో డీఎస్సీ అభ్యర్థుల తరుపున కూటమి ప్రభుత్వాన్ని ఢీ కొంటామని పానుగంటి చైతన్య హెచ్చరించారు.

# తొర్రూరు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేత

**రోడ్ల మరమ్మతు పై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన పోల్కంపల్లి గ్రామ ప్రజలు.**

**పోల్కంపల్లి - బట్టసింగారం పోల్కంపల్లి - రాయపోల్ రోడ్ల నిర్మాణం పై ఎమ్మెల్యే దృష్టికి.**

**అతి త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ.**



ఇబ్రహీంపట్నం (నేటిశుభోదయ) ప్రతినిధి ఆగస్టు 29: ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామ ప్రజలు శుక్రవారం తొర్రురు లోని క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డిని కలవటం జరిగింది. పోల్కంపల్లి నుండి రాయపోల్ పోల్కంపల్లి నుండి బట్టసింగారం రోడ్లు పూర్తిగా గుంతలమయం అయ్యిందని, గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సమస్య పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ,వెంటనే పంచాయితీ రాజ్ డి ఈ కి ఫోన్ చేసి వీలైనంత తొందరలో సమస్యను పరిష్కారం చేయాలనీ ఆదేశించడం జరిగింది. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగించవద్దని తెలిపారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకవైపు కెసిఆర్ చేసిన అప్పులకు మిత్తిలు కడుతు మరోవైపు రాష్ట్రాన్ని ప్రగతిపతంలోకి తీసుకోవడానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. పేదవారి సొంతింటి కళను నేర్వర్చటానికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపణి చేశామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లో రాజిపడే ప్రసక్తి లేదని అంచేలాంచెలుగ నియోజకవర్గం ని అభివృద్ధి చేస్తానని అన్నారు. బట్టసింగారం బిర్జి నిర్మాణానికి నిధులు కేటాయించామని త్వరలోనే రోడ్ల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# గణేష్ నిమజ్జనాలు సజావుగా నిర్వహించాలి




పెదపారుపూడి, ఆగస్టు 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): మండలంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా సజావుగా ఎట్టి అవాంఛనీయ సంఘటనలకు తావీయకుండా జరిగే విధంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయముతో ముందుకు వెళ్లాలని పెదపారుపూడి ఎంపీడీఓ విమాదేవి, తహసీల్దార్ శ్రీనునాయక్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి లు కోరారు.గణేష్ నిమజ్జనం సందర్భంలో గ్రామాల్లో తీసుకోవాల్సిన చర్యలను సూచించు నిమిత్తం మండల స్థాయి లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు, విఆర్ఓ లు, పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు.గ్రామ స్థాయిలో గణేష్ ఉత్సవ కమిటీ లతో ముందుగా సమావేశమై విగ్రహ నిమజ్జనం తేదీ సమయం నిర్ధారించుకుని ఊరేగింపు సమయంలో గొడవలు రాని విధంగా ఎలక్ట్రికల్ లైన్స్ తో సమస్యలు రాని విధంగా చూసుకోవాలని అన్నారు. రేవులో లైట్స్ ఏర్పాటు చేయడం అవసరం అయితే గజ ఈతగాళ్ళ ను సిద్ధం గా ఉంచుకోవాలని.అవసరం అయిన చోట క్రేన్ ను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. గ్రామస్థాయి అధికారులు గ్రామ పెద్దలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తూ సజావుగా కార్యక్రమాలు పూర్తయ్యే విధంగా అప్రమత్తం గా పని చెయ్యాలని అన్నారు. మండలం లో 42 వినాయక ఉత్సవ పందిళ్ళు ఉన్నాయని రోజువారీ గా ఏప్రిల్ 6 వరకు నిమజ్జనం కార్యక్రమాలు సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ అనిల్, డిటి యేసుపాదం, ఆర్ ఐ సనకా శ్రీనివాసరావు, విఆర్ ఓ లు, పంచాయతీ కార్యదర్సులు, ఎలక్ట్రికల్ లైన్ ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలను అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలి

మంథని, ఆగస్టు-29 (నేటి శుభోదయ) : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి కోరారు.బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, ఎంఐఎం పార్టీల పెద్దలు సైతం ఉద్యమకారుల హామీల అమలుపై అసెంబ్లీలో గొంతెత్తి ఉద్యమకారులకు అండగా ఉంటామని ప్రకటించాలని ఆయా పార్టీలను కోరారు.

## జగ్గంపేట భాష్యం స్కూల్లో ఘనంగా తెలుగు భాష మరియు జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు




కాకినాడ జిల్లా, జగ్గంపేట ఆగష్టు 29 నేటి శుభోదయ: జగ్గంపేట రావులమ్మ నగర్ లోని గల భాష్యం పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం మరియు జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా గిడుగు రామ్మూర్తి పంతులు మరియు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో తెలుగు ఒకటన్నారు. హిందీ, బెంగాలీ భాషల తర్వాత దేశంలో ఎక్కువగా మాట్లాడుకునే భాష తెలుగు అని తెలియజేశారు. తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29వ తేదీన తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ గౌరవ సూచికంగా ఆయన పుట్టినరోజు అయిన ఆగస్టు 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశానికి మూడు బంగారు పథకాలు అందించిన గొప్ప క్రీడాకారుడు అన్నారు. మనదేశంలో హాకీ క్రీడకు ఆద్యుడుగా ధ్యాన్ చంద్ ను అభివర్ణిస్తుంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, తెలుగు ఉపాధ్యాయులు బాలాజీ రావు,రేవతి, వ్యాయామ ఉపాధ్యాయులు రవినాగ్ పాల్గొన్నారు.

## పులిగడ్డ పెనుమూడి బ్రిడ్జి వద్ద -నిమజ్జన ఏర్పాట్లకు సిద్ధం

**పులిగడ్డ సర్పంచ్ విజయకుమార్**



అవనిగడ్డ, ఆగస్టు 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): పులిగడ్డ పెనుమూడి బ్రిడ్జ్ వినాయకుని విగ్రహానికి నిమజ్జనం చేసేటప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా భారీ గేట్లు ఏర్పాటు చేశామని అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాజుల యువకుమార్ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ లు తెలిపారు. శుక్రవారం సి. ఐ., సర్పంచ్ లతో ఎస్. ఐ. శ్రీనివాస్, పంచాయతి ఈవో బి.అనిత, టోల్గేట్ సిబ్బంది కలసి పులిగడ్డ పెనుమూడి బ్రిడ్జి దగ్గర ఉన్నటువంటి ప్రదేశాన్ని పరిశీలించి ఏర్పాటల్లో పాల్గొన్నారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, అన్ని విధాల ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. వినాయక పందిళ్ల నిర్వాహకులు సహకరించాలని కోరారు.



# ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ ఉద్యాన పంటలలో పాటించవలసిన సూచనలు

**ఖమ్మం జిల్లా ఉద్యాన శాఖ అధికారి యం వి మధుసూదన్**






ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రస్తుతం కురిస్తున్న అధిక వర్షాలకు వివిధ ఉద్యాన పంటలలో పాటించాల్సిన సూచనలను ఖమ్మం జిల్లా ఉద్యాన శాఖ అధికారి యం వి మధుసూదన్ పేర్కొన్నారు. పండ్ల తోటలు. కొత్తగా నాటిన వివిధ రకాల పండ్ల మొక్కలును వెదురు కర్రలతో కట్టి గాలికి వంగిపోకుండా ఆధారం కల్పించాలి.గాలికి దెబ్బతిన్న , విరిగిపోయిన కొమ్మలను సీకేచర్ ఉపయోగించి కత్తిరించాలి. కత్తిరించిన చివర్లకు సిఓసి లేదా బోర్డో మిశ్రమం పూయాలి. సాధ్యమైనంత వరకు వర్షపు నీరును 48 గంటల కంటే ఎక్కువ సమయం చెట్ల చుట్టూ నిలువకుండా చూసుకోవాలి. నిలిచిన నీటిని వెంటనే గండి కొట్టి మురుగు నీరు తోట నుండి బయటకి పోయే వసతి కల్పించాలి. చెట్టు చుట్టూ మట్టిని ఎగదోయడం వలన వేరుకుళ్ళు నష్టాన్ని నివారించవచ్చు. 1 శాతం కేఎన్ఓ 3 లేదా 2 శాతం యూరియా ద్రావణాన్ని 2-3 సార్లు వర్షాలు తగ్గిన తర్వాత పిచికారీ చేయాలి. వర్షాలు కురిసే సమయంలో ఎరువులు వేయరాదు. వర్షాలకు ఎరువులు తేలికగా భూమి లోపలి పొరలలోకి పోయి చెట్లకు అందుబాటులో ఉండదు. కాబట్టి వర్షం వెలసిన వెంటనే యూరియా లేదా మల్టీ కె 10 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. నత్రజనిని యూరియా రూపంలో కాకుండా అమ్మోనియా రూపంలో అందిస్తే ఎక్కువ నష్టం ఉండదు. మచ్చ తెగులు నివారణ కోసం తెగులు ఆశించిన కొమ్మలను, ఆకులను తీసివేసి కార్బెన్డజిం 1గ్రా/లీ. లేదా మాంకోజెబ్ 2 గ్రా/లీ. పిచికారీ చేయాలి. అధిక వర్షాలకు జామలో ఎండు తెగులు అధికంగా వ్యాప్తిచెందుతుంది. దీని నివారణ కోసం 90 కిలోల పశువుల ఎరువు, 10 కిలోల వేప పిండి, 2 కిలోల ట్రైకోడెర్మావిరిడి అనే జీవ శిలీంధ్రనాశిని కలిపి ప్రతి చెట్టుకి 30-40 కిలోలు వేయాలి. సాధ్యమైనంతవరకు వర్షపు నీరు 48 గంటల కంటే ఎక్కువ సమయం మొక్క చుట్టూ నిలువకుండా చూసుకోవాలి. నిలిచిన నీటిని వెంటనే గండి కొట్టి మురుగు నీరు పోయే వసతి కల్పించాలి. టమాట, వంకాయ, ఉల్లి, మిరప, బెండ, తీగ జాతి కూరగాయలలో తీసుకోవలసిన చర్యలు. పొలంలో నిలిచిన నీటిని తీసివేయాలి పంట మీద 13-0-45 , 5గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి మొక్కలకు మట్టిని ఎగదోయాలి. నిటారుగా పెరిగే మొక్కలకు ఊతమివ్వాలి. 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు యూరియా ద్రావణం 10 గ్రా/లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. మిరపలో, మిరప పంటలో అధిక వర్షాల వల్ల నీళ్లు నిలిచి నారు కుళ్ళు వచ్చే ప్రమాదం ఉంది. దీనిని నివారించుటకు సిఓసి 3 గ్రా. మరియు ప్లాంటోమైసిన్ 1 గ్రా. 1 లీ. నీటి లో కలిపి పిచికారి చేయాలి. ఆయిల్ పామ్ లో. నిలబడిన నీటిని మొక్క వేరు వ్యవస్థ దగ్గర ఉంచకుండా తోట నుంచి కాలువ తయారుచేసి బయటకు పంపాలి. లేత తోటలలో ఆయిల్ ఫామ్ కార్బన్డిజం కాపర్ దాతు శిలీంధ్ర నాశనిని పిచికారి చేయాలి. వర్షాలు అనంతరం సిఫారసు చేయబడిన ఎరువులను అందించాలి. కోతకు తయారైన గెలలను వెంటనే మార్కెట్ చేయాలి అని సూచించారు.

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సరఫరాకు చర్యలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**యూరియా పంపిణీలో చిన్న అవకతవకలు జరిగినా స్పాట్ లో సస్పెండ్**

**కూసుమంచి క్యాంపు కార్యాలయంలో యూరియా సరఫరాపై సమీక్షించిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచి పోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సోసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎవరైనా చిన్న అవకతవకలకు పాల్పడిన స్పాట్ లో సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సబ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా పంపిణీ పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్ అధికారినీ నియమించాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాకు వచ్చే యూరియా స్టాక్ ఇప్పటి వరకు 60 శాతం మార్కెట్ ద్వారా వ్యవసాయ సహకార సొసైటీలకు, 40 శాతం ప్రైవేటు డీలర్లకు కేటాయించి రైతులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మంత్రి ఆదేశాలు మేరకు పాలేరు నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఇక నుంచి ప్యాక్స్ ద్వారా మాత్రమే యూరియా పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి ప్యాక్ సొసైటీ పరిధిలో అవసరమైన మేర సబ్ సెంటర్లను అదనంగా ఏర్పాటు చేసి పారదర్శకంగా యూరియా పంపిణీకి చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఉన్న భూమికి తగ్గట్లుగా అవసరమైన ఎరువుల స్టాక్ అందుబాటులో పెట్టాలని, పోలీసుల భద్రతతో ఎకరానికి ఒక బ్యాగ్ చొప్పున రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు పరిశీలించి నేరుగా యూరియా పంపిణీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఇతర అవసరాలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలి**

**క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు క్రీడాకారులు పోటీపడాలి**

**జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంలో నిర్వహించిన 3కె రన్ ను ప్రారంభించి, పాల్గొన్న జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్






అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సన్మానించి, జ్ఞాపికలు అందించారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి చేసిన సేవలు, ఆయన గొప్పతనాన్ని, క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్రీడల పోటీల వలన




ఆరోగ్యం, ఉల్లాసం, సాంఘిక సౌభ్రాతృత్వం పెరిగి శారీరక, మానసిక పనితీరు మరింత మెరుగవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. గ్రామీణా ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుందని, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. భారత దిగ్గజం హాకీ ఆటగాడు దేశానికి, క్రీడా రంగానికి ధ్యాన్‌చంద్ చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కొనియాడారు. భారతదేశానికి క్రీడల్లో కీర్తి సంపాదించి పెట్టిన క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపడం అభినందనీయమన్నారు. యువతకు క్రీడా స్ఫూర్తినిచ్చేందుకు ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి క్రీడల్లో చేరేవారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో స్టేడియాల సమర్థ వినియోగం, అధునాతన పరికరాలు, కోచ్‌లకు మంచి ప్రమాణాలతో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, మంత్రుల సహకారంతో క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ ఇన్ డోర్ స్టేడియంలో యునెక్స్ సన్ రైజ్ 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాలబాలికల బాట్మ్ మెంట్ చాంపియన్ షిఫ్ పోటీలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా శు



క్రవారం ఉదయం 3కె రన్ ను సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, 3కె రన్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇల్లెందు క్రాస్ రోడ్, జిల్లా కోర్టు, ఇందిరనగర్ సెంటర్ నుండి జెడ్పి సెంటర్ మీదుగా రన్ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, అధికారులు, కోచ్ లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజన్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం....



యాడికి ఆగస్టు 29 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) మండల కేంద్రంలో ఉన్న విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా తెలుగు భాషా దినోత్సవం ను నిర్వహించడం జరిగింది..గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం తెలుగు భాషా దినోత్సవం ను జరుపుకుంటున్నందున విజన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి టెంకాయ సమర్పించి నివాళులు అర్పించారు.తదుపరి తెలుగు పద్యాలు,పాటలు,కవులు వారి రచనల గురించి చర్చ, తెలుగులో వక్తృత్వ పోటీలు, తెనాలి రామ కృష్ణుడి చతురత, పొడుపు కథలు, పరమానందయ్య శిష్యుల కథలు మొదలైన అనేక కార్యక్రమాలను విద్యార్థుల చే నిర్వహించడం జరిగింది.విజన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగు వ్యవహారిక భాష కొరకు ఎంతో శ్రమించారని,తెలుగు సాహిత్యానికి ఎంతో చేశారని,అలాగే తెలుగు సాహితీ చరిత్ర గురించి వివరిస్తూ స్త్రీల కోకిల కంఠములలో,కర్షక శ్రామిక స్వేదములో,తెలుగు పండుగలలో తెలుగు సాహిత్యం మరియు గొప్పదనం గురించి తెలుస్తుందని, మాతృదేవి,మాతృ భూమి,మాతృ భాష ఈ మూడింటి ఔన్నత్యం, మాతృ శబ్దం వింటే మనసు పులకిస్తుందని "దేశ భాష లందు తెలుగు లెస్స" అని వివరించారు.తదుపరి తెలుగు ఉపాధ్యాయులు, వెంకట నాయుడు, అనిత ని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు





## జిల్లాకు 50 ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ మంజూరు

### మార్కెట్ ఆదాయం టార్గెట్ సాధించేందుకు కృషి
### రూ.150 కోట్లతో మిర్చి మోడల్ మార్కెట్ పనులు
### జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి యం.ఏ. ఆలీం



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 50 ఆటో మేటిక్ క్లీనర్స్ ను మంజూరు చేసినట్లు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి యం.ఏ. ఆలీం తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం ను శుక్రవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. శనివారం నిర్వహించనున్న ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ అవగాహన కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...జిల్లాలో తొలిసారిగా ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ వినియోగం పై నేలకొండపల్లి లో డేమో -కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం జిల్లా లోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు, సిబ్బంది కి అవగాహన కల్పించున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న 256 ప్యాడీ క్లీనర్స్ కు కొత్తగా వచ్చిన క్లీనర్స్ కు అనుసంధానం చేసి వినియోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో తొలిసారిగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కు డ్రయ్యర్ ను మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే మిగతా మార్కెట్లకు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గత సీజన్ లో 232 ధాన్యం కోనుగోలు కేంద్రాలకు అదనంగా మరో 50 కేంద్రాలు ఈ సీజన్కు పెంచే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అందుకు తగ్గట్టుగా మార్కెట్ నుంచి అందించాల్సిన పరికరాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మార్కెట్ కమిటీల ఆదాయం గత ఏడాది రూ.63 కోట్ల కు గాను, రూ.65 కోట్లు సాధించినట్లు తెలిపారు. ఈ ఏడాది రూ.69 కోట్ల టార్గెట్ కాగా..ఇప్పటి వరకు రూ.15 కోట్ల ను సాధించినట్లు తెలిపారు. గడువు లోపు లక్ష్యం పూర్తి చేస్తామని పేర్కోన్నారు. గతేడాది 1.80 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాది పత్తి సాగు పెరిగినందున్న మార్కెట్ కు పత్తి దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రావచ్చునని అన్నారు. పత్తి కి రూ.8,110 మద్దతు ధర ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ధాన్యం కు కామన్ రకం కు రూ. 2369, గ్రేడ్ రకం కు రూ.2389 మద్దతు ధరను చెల్లించనున్నట్లు తెలిపారు. ఖమ్మం లో మిర్చి మోడల్ మార్కెట్ ను రూ.150 కోట్ల తో పనులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో కొత్తగా మంజూరైన మత్కేపల్లి మార్కెట్ కు స్థలం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు.

## అమేజాన్ కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థిని



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అమెజాన్ కు తమ కళాశాల విద్యార్థిని షేక్ పర్వీన్ తభస్సుమ్ ఎంపికైనట్లు యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. లేఆఫ్స్ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కూడా ఉద్యోగం సాధించడం తమ కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. కష్టపడి చదివితే తప్పక విజయం సాధిస్తారని అందుకు పర్వీన్ తభస్సుమ్ ఒక ఉదాహరణ అని తెలిపారు. కొలాబెరా డిజిటల్ సంస్థకు క్లైంట్గా ఉన్న అమేజాన్కు క్యాటలాగ్ స్పెషలిస్టా తమ విద్యార్థిని ఎంపికవడం గర్వించదగ్గ విషయంగ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండే ట్రైనింగ్స్ అందించడం వల్ల ఇది సాధ్యమైందని, ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక పర్యవేక్షణ కలిగి ఉంటామని అందువల్లనే ప్లేస్మెంట్స్ విషయంలో హైదరాబాద్కు ధీటుగా పోటీపడగలుగుతున్నామని తెలిపారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ వంటి వివిధ అంశాలపై ట్రైనింగ్ అందించడం ద్వారా అంతర్జాతీయ కంపెనీలకు తమ విద్యార్థులు ఎంపికవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. క్యాట్లాగ్ స్పెషలిస్టా తొలుత 3.50 లక్షలు వార్షిక ఆధాయంగ అందుకుంటుందని తెలిపారు. కృత్రిమ మేధ వల్ల ఉద్యోగాల కొంత కంటే కొత్త ఉద్యోగాలు సృష్టింపబడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎంపికైన పర్వీన్ తభస్సుమ్ ను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితకు పెద్దపీఠ..!

### స్త్రీశక్తితో తిరుగులేని శక్తిగా ఆడబిడ్డలు..!
### కారంపూడిలో కదంతొక్కిన మహిళలు..!
### స్త్రీశక్తి విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి,జూలకంటి..!



**(నేటిశుభోదయ):** మహిళా సాధికారితకు కూటమి ప్రభుత్వం పెద్దపీఠ వేస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పురుద్ఘాటించారు. " సూపర్ సిక్స్ - సూపర్ హిట్ " లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా ఎదురు ఏర్పాటు చేసిన " స్త్రీ శక్తి - మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం" విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 8 వేల మందికి పైగా మహిళలు ఈ సభకు తరలివచ్చి, మహిళల ఆర్థిక చేయూతకు సంస్కరణాత్మక సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతూ భారీ ర్యాలీతో వారి అభిమతాన్ని చాటుకున్నారు. ముందుగా స్థానిక మొయిన్ రోడ్డులో మహిళలు వివిధ రకాల సాంస్కృతిక నృత్యాలు, సూపర్ సిక్స్ పథకాలను మేళవించి వినూత్నంగా తయారు చేసిన గజ మాలతో మంత్రి గొట్టిపాటి, జూలకంటిలకు నియోజకవర్గ మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సభ వేదిక వద్ద గర్భిణీ స్త్రీలకు మంత్రి, ఎమ్మెల్యే చేతులపై శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించి.. ఆశీర్వాదించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి, వేదికపై మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.., ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమని, మహిళల ఆర్థిక చేయూతకే తల్లికి వందనం, స్త్రీ శక్తి %-% మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం 1,2 పథకాలని ఆయన చెప్పుకొచ్చారు. అర్హులుగా ఉండి.., ఎవరికైనా పించన్ రాకుంటే.., వారు ప్రభుత్వాధికారులను సంప్రదిస్తే వారికి కచ్చితంగా పింఛన్ ను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతి, పోలవరం నిర్మాణాలు కూటమి ప్రభుత్వం ముందున్న లక్ష్యాలని, విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దడమే చంద్రబాబు నాయుడు కర్తవ్యమని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కడా రాజీపడరని ఉద్ఘాటించారు. స్త్రీశక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసినందుకు కృతజ్ఞతగా ఇంతమంది మహిళలు ఇక్కడకి రావడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.







# పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన

### తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
### అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
### 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ
### కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, జిపి భవనం ప్రారంభం,
### పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి శుక్రవారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హత్య





తండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల, పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. హత్యతండా గ్రామానికి లింక్ కెనాల్ తో కలుపుకొని సుమారు 249 కోట్లు మంజూరు చేసుకున్నామని అన్నారు. గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్డు, పశు వైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. మల్లాయిగూడెం నుంచి భగత్ వీడు వరకు 3 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని, ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 3 కోట్ల 76 లక్షలు ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. లింగారంతండాలో 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నేడు ప్రారంభించామని అన్నారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి లింగారం తండా వరకు కోటి 28 లక్షలతో రోడ్డు మంజూరు చేసామని, ఈ పనులు వర్షాకాలం ముగిసే నాటికి టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ గ్రామానికి 46 లక్షల అంతర్గత సిసి రోడ్లు అందించామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారాం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. జీళ్ల చెరువు గ్రామంలో 2 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైయిన్లతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజల దీవెనలతో పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్



సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 7 లక్షల రేషన్ కార్డులు జారీ, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధుల జమ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించామని, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. పేదల సొంతింటి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే



4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, 4 విడతల్లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తు న్నామని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో మంచి వర్షాలు కురిసాయని, వర్షాకాలం చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో సెప్టెంబర్ నెల నుంచి మళ్ళీ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. 20 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించుకున్న లింగారంతండా గ్రామస్తులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో కొత్తగా వచ్చే కార్యవర్గం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి లింగారం తండ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మంత్రి చొరవతో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు వేగంగా పడుతున్నాయని , లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం కూసుమంచి మండలం జీళ్లచెరువు ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, రెండు జతల సాక్స్ లను మంత్రి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆరోగ్యానికి శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

### జాతీయ క్రీడా దినోత్సవం
### మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళ్లు
### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, ఆగస్టు-29 (నేటిశుభోదయ): క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.









శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశానికి గర్వకారణమైన హాకీ ఆటగాడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని అన్నారు. యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం నిర్మాణానికి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. మండల కేంద్రాలలో కూడా క్రీడా మైదానాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. క్రీడాకారులు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు తద్వారా మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు, క్రీడాభిమానులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, జిల్లా క్రీడలు, యువజన సర్వీసులు శాఖ అధికారి రఘు, విద్యాశాఖ అధికారి రాజేందర్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎల్ జైపాల్, క్రీడాకారులు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ దుస్తుల్లోనే అమ్మవారి దర్శనం



విజయవాడ, ఆగస్టు 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): విజయవాడలోని ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నేటి నుంచి ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భక్తుల కోసం కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి . సెప్టెంబర్ 27 నుంచి భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించాలి. ఒకవేళ సంప్రదాయ దుస్తులు లేకపోతే ఆలయంలోకి ప్రవేశం ఇవ్వబోమని ఆలయ అధికారులు స్పష్టం చేశారు. అదే విధంగా, ఆలయంలో సెల్ఫోన్ వాడకంపై నిషేధం విధించారు. ఇటీవల భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించకపోవడం, అంతరాలయంలో వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం వంటి ఘటనలు గుర్తించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆలయ సాంప్రదాయాలకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. అంతేకాకుండా, ప్రోటోకాల్ దర్శనాలకు వచ్చే వారు ఆలయ ఆఫీసులోనే ఫోన్లు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. భక్తులు, ఉద్యోగులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించడం ఇకపై తప్పనిసరి కానుంది. ఆలయ సిబ్బంది తప్పనిసరిగా ఐడీ కార్డులు ధరించాలని.. అలాగే స్కానింగ్ పాయింట్, టికెట్ కౌంటర్ వద్ద కఠిన తనిఖీలు జరగనున్నాయని అధికారులు తెలిపారు. ఇకపై డ్రెస్ కోడ్ లేకపోయినా, సెల్ఫోన్ తీసుకవచ్చే వారిని ఆలయంలోకి అనుమతి ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రధాన రహదారుపై తిరిగిన రెండు దమ్ము ట్రాక్టర్లకు 20000 వేలు జరమానా

### ప్రధాన రహదారులపై దమ్ము ట్రాక్టర్లు తిరిగితే కఠిన చర్యలు :- ఎస్సై వాసు



(నేటి శుభోదయ): ప్రధాన రహదారులపై దమ్ము ట్రాక్టర్లు తిప్పితే కఠిన చర్యలు తప్పవని కారంపూడి ఎస్సై వాసు అన్నారు. గురువారం సాయంత్రం దాచేపల్లి రహదారిలో వెళ్తున్న రెండు దమ్ము ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాచర్ల వెహికల్ ఇన్స్పెక్టర్ శేషరెడ్డి శుక్రవారం 20000వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై వాసు మాట్లాడుతూ ప్రధాన రహదారులపై దమ్ము ట్రాక్టర్ తిరగటం వల్ల నూతనంగా వేసిన రహదారులన్నీ అధ్వానంగా పాడైపోతున్నాయని తెలిపారు. కాబట్టి ఎవరైనా ప్రధాన రహదారులపై దమ్ము టాక్టర్లు తిప్పితే జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ప్రధాన రహదారులపై దమ్ము ట్రాక్టర్లు తిరిగితే వెంటనే పోలీసు వారికి స్థానికులు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్ల జాబితా సవరణ గడువు ఈనెల 30 తేదీ వరకు స్వీకరణ



**అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్.**

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 29: శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 వరకు సరిచేసుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ బూత్ ల జాబితాలో అభ్యంతరాలు వున్నా తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 30న ఆయా మండలాల్లో



ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని అన్నారు. దీని ఆధారంగా ఈ నెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈ నెల 2న గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని తాండాలలో పోలింగ్ బూత్ లు దాదాపు 5 కిలో మీటర్ల పరిధిలో వున్నాయని, కొత్తూరు తదితర ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి దగ్గరనే పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్రెడ్డి, బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, సీపీఎం నాయకులు పగడాల యాదయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రామేశ్వరరావు, ఎంఐఎం నాయకులు తౌసిఫ్ మొహమ్మద్, ఇతర నాయకులు బి.సుధాకర్రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి, నిట్టు జగదీశ్ పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో నివాసం ఉండేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం, నేటి శుభోదయ ::: మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉద్యోగినుల వసతి గృహంలో ఉండుటకు ప్రవేశముల కొరకు దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వసతి గృహము స్వీయ నిర్వహణ పద్ధతి పై నిర్వహించబడుతుందని, హాస్టల్ లో ఉండుటకు ప్రవేశం పొందాలనుకునే వారు సంబంధిత ధృవీకరణలతో వసతి గృహం లో సంప్రదించాలని సంక్షేమ అధికారి అన్నారు. ప్రవేశం కొరకు ప్రభుత్వ/ ప్రైవేట్ కార్యాలయం నందు లేదా ఏదైనా సంస్థ/షాపింగ్ మాల్ యందు ఉద్యోగం చేస్తున్న మహిళ ఉద్యోగినులై ఉండాలన్నారు. వయస్సు 18 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి, ఆర్థికంగా వెనుకబడిన వారై ఉండాలని తెలిపారు. ఉద్యోగము కొరకు శిక్షణ పొందుతున్న విద్యార్థినిలు కూడా ప్రవేశానికి అర్హులని అన్నారు. అర్హతలు కలిగిన వారు పుట్టిన తేదీ, ఉద్యోగ ధృవీకరణ పత్రము/ఉద్యోగ శిక్షణ తరగతికి చెందిన పత్రం, శాలరీ సర్టిఫికెట్ ధృవపత్రములతో ఉద్యోగినుల వసతి గృహమును సందర్శించాలన్నారు.ఇట్టి వసతిగృహము (వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్), వెజిటబుల్ మార్కెట్ గేట్, ఓల్డ్ డిఆర్డిఏ ఆఫీస్ పక్కన, బుర్హాంపురం, ఖమ్మం వద్ద వున్నదని, పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 7901017341 సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజ్యాంగా పరిరక్షణ యాత్ర

### స్వాగతం పలికి మాలలు విజయవంతం




పల్నాడు జిల్లా మరియు చిలకలూరిపేట మాలలు **(నేటి శుభోదయ):** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పై తెచ్చిన ఆర్డినెన్స్ ని రద్దు చేయాలని కుప్పం నుండి ఇచ్చాపురం వరకు మొదలుపెట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా నేడు చిలకలూరిపేట కి మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుళ్ళి బిల్లి అశోక్ బాబు, గ్లోబల్ రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రకు సంఘీభావంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మరియు కమిటీ మద్దతు తెలపగా అక్కడ కార్యక్రమ నిర్వాహకులుగా వంజా ముత్తయ్య, దాసరి చిట్టిబాబు, ముకిరి కోటి కవల దినకరన్,లు వ్యవహరించగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మాలలపై వివక్షత కొనసాగుతుందని ఎస్సీ వర్గీకరణ కాదని రాజ్యాంగ విరుద్ధమైన అంశాలపై రాజకీయ పార్టీలు దృష్టి పెట్టవద్దని రాష్ట్రంలో మాలలంతా ఐకమత్యంతో ఉన్నారని తెలపటానికి ఈ యాత్ర కొనసాగుతుందని ఎస్సీ వర్గీకరణ పై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని అభివృద్ధికి దూరంగా ఉన్న కులాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వాలకు ఉంటే రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని అలాకాకుండా కులాలను విడదీసే ప్రయత్నాలు మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ... యాత్రలో భాగంగా చిలకలూరిపేటలోని పలు అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు ఎడ్ల సురేష్, బసవయ్య నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు విస్తాల జయరావు, వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తి పాటు వెంకటేశ్వర్లు,వంజా జాన్ ముత్తయ్య, దాసరి చిట్టిబాబు, కవల దినకర్, గుజ్జర్లపూడి అంజిబాబు, అందెల సుబ్బారావు, అన్నలదాసు బుల్లిబాబు, మైలా రాజేష్, దొడ్డ రాకేష్ గాంధీ, అందాల శౌరి, యామర్తి, కోపూరి సురేష్, జంగా సీతయ్య, మల్లాయపాలెం రాయన్న, కోటేశ్వరరావు,జమ్మలమడక కాక, జెర్రిపోతు బుల్లిబాబు, బూదాటి సంసోను, చిలకలూరిపేట పట్టణ అంబేద్కర్ యూత్, తదితరులు నాయకులు రాయిని చిన్న, కొమ్మ తోటి సుధాకర్, శ్రీనివాస్, తుమ్మ పాపారావు, కొండ్రు కరుణాకర్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు ...

## క్రీడలు గెలుపు ఓటములకే పరిమితం కావు

### - డాక్టర్ కాపమురళీకృష్ణ



వైరా, నేటి శుభోదయ ::: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వైరా ఇండోర్ స్టేడియంలో షటిల్ క్రీడలుజాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వైరా ఇండోర్ స్టేడియంలో షటిల్ క్రీడలు ఘనంగా నిర్వహించారుఈ పోటీలు కోచ్అంజాద్పాషా మార్గదర్శకత్వంలో జరిగాయి ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు మరియు మెడల్స్‌ను ముఖ్య అతిథులైన డాక్టర్ కాపా మురళీకృష్ణ మరియు ఐటీ ఆఫీసర్ శేషుకుమార్ ప్రదానం చేశారు. ఈ సందర్భంలో ప్రియాంత్, సాయికృష్ణ, గోపాల్, సతీష్, నిఖిల్ తదితరులు నిర్వాహకులుగా పాల్గొన్నారు.ముఖ్య అతిథి డా. కాపా మురళీకృష్ణ తన సందేశంలో ఒకముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించారు. ఆయనమాట్లాడుతూక్రీడలు కేవలం గెలుపు, ఓటములకే పరిమితం కావు. క్రీడలు మనకు క్రమశిక్షణ, సహకారం,నాయకత్వం, ఓర్పు వంటి విలువలను నేర్పిస్తాయి. శరీరం ఆరోగ్యంగా ఉండడం వల్ల మనసు సైతం బలంగా ఉంటుంది. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తేనే భవిష్యత్తు తరాలు సంపూర్ణ అభివృద్ధిని సాధిస్తాయి” అని అన్నారు.ఈ కార్యక్రమం మొత్తం విద్యార్థులలో క్రీడా ఆత్మను రగిలించింది.






## అడిగిన వారికి లేదనకుండా చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ సాయం

### విమర్శలు చేసేవారు ఒక్కసారి ప్రభుత్వాస్పత్రులకు రావాలి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

నేటి శుభోదయ 29 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ : అడిగిన వారికి లేదనకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ సాయం



అంది స్తున్నారని తెలిపారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వైకాపా ప్రభుత్వం 5ఏళ్లలో చేసిన సాయాన్ని కూటమి ఏడాదిలో అధిగమించడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. జగన్ రూ.10 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా ఇచ్చినా ఆగని సంక్షేమం, అభివృద్ధి, సీఎంఆర్ఎఫ్ సహాయ పంపిణీలే చంద్రబాబు-అతడికి



మధ్య తేడా అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయం లో 73 మంది లబ్ధిదారులకు రూ.38.43 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు . అనంతరం మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలో రూ. 500 కోట్లు పైగా, వినుకొండ నియోజక వర్గంలో 832 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 79 లక్షల 49 వేల 978 సీఎంఆర్ఎఫ్ సాయం చేశామన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ.. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సంప్ర దిస్తే తప్పక సాయం లభిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగానే రూ.1129 కోట్లతో 4,472 గ్రామాల్లో ఏర్పాటుచేయనున్న విలేజ్ క్లీనిక్‌ల గురించి ప్రత్యేకంగాప్రస్తావించారు చీఫ్‌విప్ జీవీ. అక్కడికే వైద్యులు వచ్చి పరీక్షలుచేసి మందులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 5ఏళ్ల వైకాపా ప్రభుత్వంలో ఆస్పత్రులకు వెళితే కనీసం ఔషధాలు లేని దుస్థితులు చూశామన్నారు. ఆస్పత్రుల్ని నిర్వీర్యం చేయడమే కాక నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడా రని మండిపడ్డారు.

**బొల్లా వచ్చినా మంచి వైద్యం, మందులిచ్చి పంపిస్తాం**

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగానే స్థానిక ప్రభుత్వాస్పత్రుల్లో మందుల్లేవు, మందులు అమ్ముకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు చేసిన ఆరోపణలపైనా తీవ్రంగా స్పందించారు చీఫ్‌విప్ జీవీ. దమ్ముంటే వచ్చి ఆ విషయం నిరూపించాలని సవాల్ చేశారు. ఆయనే వచ్చినా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం,నెంబర్-1 మందులు ఇచ్చి పంపి స్తామన్నారు. నోటికొచ్చినట్లు విమర్శలు చేసే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించా రు. నోరు అదుపులో పెట్టుకుని నిజాలు



మాట్లాడితే బావుటుందని హితవు పలికారు. బొల్లా పాపం పండింది కాబట్టి ప్రజలు చిత్తుగా ఓడించినా బుద్ధి రాలేదని చురకలు వేశారు. వారి హయా ంలో స్థానిక ప్రభుత్వాస్పత్రుల్లో రోజుకి 10మంది ఓపీ కూడా ఉండేది కాదని, ఇప్పుడది 100 పైగా నమోదవుతోందన్నారు. అందుకే విమర్శలు చేసే బొల్లా అతడి టీమ్‌లో ఎవరైనా ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తే స్వయంగా వాళ్లకే అన్నీ నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జ్వరాలతో 150 మంది విద్యార్థులు ఇంటికి. మెరుగైన వైద్యం అందించాలి. ఎమ్మెల్యే ఆదేశాలు.





ఏన్కూర్, నేటి శుభోదయం:: పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారికి మెరుగైన చికిత్స అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో శుక్రవారం అకస్మిక తనిఖీ చేశారు. ఎమ్మెల్యే విద్యార్థుల తో కలిసి ఆప్యాయంగా ఎలా ఉన్నారంటూ పలకరించారు. దీంతో కొందరు బాలికలకు జ్వరంతో ఉన్నట్టు తెలిపారు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని డాక్టర్ బి రాములు ను ఆదేశించారు. 150 మంది పిల్లలు జ్వరము, జలుబు రావడంతో తల్లిదండ్రులు ఇంటికి తీసుకుని వెళ్లారని ఎస్ఓ లావణ్య ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే పిల్లలను వెంటనే రప్పించాలని ఆదేశించారు. పిల్లలు వేడి నీళ్ల తో స్నానం లు చేయటం లేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించడంతో వాటర్



గీజర్ పని చేయడం లేదంటూ ఎంతోకాలంగా నిరుపయోగంగా ఉందని ఎస్ఓ లావణ్య సమాధానం ఇచ్చారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎస్ ఓ లావణ్య ను ఆదేశించారు. అనంతరం వంటగదికి వెళ్లి మెనూ ను, భోజనాన్ని పరిశీలించారు .నాలుగు రోజుల మాత్రమే గుడ్లు పెడుతున్నారని చెప్పటంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మేస్ చార్జీలు పెద్ద ఎత్తున పెంచడం జరిగిందని, అదేవిధంగా ఆరోగ్యకరమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలంగాణలో కురిసిన వర్షాలకు స్కూలు, హాస్టల్లో



పిల్లలకు జ్వరాల బారిన పడిన విషయం తెలుసుకొని ఈ పాఠశాలను సందర్శించడం జరిగిందని జ్వరాలతో ఉన్న పిల్లలందరికీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ బి రాములు, డాక్టర్ మౌనిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, లచ్చిరాం నాయక్, ముక్తి వెంకటేశ్వర్లు,శోభన్ నాయక్, గిద్దగిరి సత్యనారాయణ, కట్ట సత్యనారాయణ, నల్లమల శివకుమార్, మాలోతు నరసింహారావు, పూర్ణ కంటి మైస రావు, సీతారాములు,నిమ్మల నరేందర్, లెనిన్, చందమామ నరసింహారావు, పంతగాని నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు

నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ముసాయిదా ఓటర్ల జాబితా పై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ యం. యర్రయ్య ను నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లు రాయపూడి నవీన్, వెంకన్న, మాజీ ఎంపీటీసీ బొందయ్య, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు లు శుక్రవారం కలిశారు. ఓటర్ల జాబితా పై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఒకే కుటంబం కు చెందిన ఓటర్ల కుటుంబ సభ్యులు ఒక వార్డులో...మరి కొంత మంది ఒక వార్డులో ఉన్నారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఓటర్ల లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే మారుస్తామని పేర్కొన్నారు. అదే విధంగా ఒక వార్డు కు చెందిన ఓటర్ల ఒకే చోట లేకుండా వీధులు చాలా దూరంలో ఉన్నాయని... ముఖ్యంగా 9 వార్డు నుంచి 13 వార్డు వరకు ఓట్లు ను ఒకే వార్డు ఒకే ప్రదేశం లో ఉండేలా చూడాలని కోరారు. అదే -విధంగా పోలింగ్ కేంద్రాలకు కూడ అందుబాటులో ఉంచాలని కోరారు: వీటిని జిల్లా అధికారులతో చర్చించి నిర్ణయం తీసకుంటామని ఎంపీడీఓ తెలిపారు. అదే విధంగా శనివారం జరిగే రాజకీయ నాయకుల సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిమర్జనానికి విచ్చేయు వినాయక విగ్రహాలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడండి

### మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్.



రాజేంద్ర నగర్,ఆగస్టు29(నేటి శుభోదయ): వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా నిమర్జనానికి విచ్చేయు వినాయక విగ్రహాలకు ముందస్తు మరమ్మతులు చేపట్టాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మెన్ కాస్తూరి నరేందర్ ముదిరాజ్ తెలిపారు.శుక్రవారం మణికొండ మున్సిపాలిటీలోని నేక్నాంపూర్ చెరువులో నిమర్జనం ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ తో కలిసి పర్యవేక్షించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...నిమర్జనానికి విచ్చేయు వినాయక విగ్రహల వెంట వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కమిషనర్ ప్రదీప్ కుమార్ ను కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్,కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్ కుమార్,మాజీ కో ఆప్షన్ సభ్యులు అహమద్ షా ఖాన్,డిఈ శివ సాయి,డిఈ సంజయ్,ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం తహసిల్దార్ ని సన్మానించిన.. టి యాదేశ్

### మహేశ్వరం మండల్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అప్పల నాయుడుని మహేశ్వరం మండల అధ్యక్షులు యాదేశ్ సన్మానించారు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలనికి నూతనంగా విచ్చేసిన మండల తహసీల్దార్ ని బీజేపీ మహేశ్వరం మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది..ఎమ్మార్వో తో మాట్లాడుతూ మండలం లో ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని, బూ బారతి లో తప్పులను సవరించాలని కోరడం జరిగింది. దానికి ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి తప్పుకుండ సమస్యలను పరిష్కరిస్తానని తెలపడం జరిగింది.. ఏ సమస్యలు ఉన్న మా ద్రుష్టికి తీసుకువస్తే తప్పకుండ పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి యాదయ్యగౌడ్,మండల అధ్యక్షులు యదేశ్ ,నర్సింహా, కర్ణాకర్, శేఖర్, మల్లేష్, పాండు,మాధవ్,పాల్గొన్నారు..

## ప్రొఫెసర్ల వయోపరిమితిని 60 నుంచి 65 ఏళ్ల వరకు పొడిగింపు ఆలోచనకు వ్యతిరేకంగా నిరసన




రాజేంద్రనగర్,ఆగస్టు29(నేటి శుభోదయ): ప్రొఫెసర్జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో పనిచేస్తున్న ప్రొఫెసర్ల వయోపరిమితిని 60 నుంచి 65 ఏళ్ల వరకు పొడిగింపు ఆలోచనకు వ్యతిరేకంగా రాజేంద్రనగర్ లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు.కలశాల నుంచి పరిపాలనా భవనం వరకు వరకు ర్యాలీగా వచ్చి రిజిస్ట్రార్ కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం జయశంకర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ..అగ్రికల్చరల్ పీజీ, పిహెచ్ డీ పూర్తిచేసి ఏళ్ళు గడుస్తున్నా.గత ఎనిమిదేళ్ల నుంచి నోటిఫికేషన్ లేకపోవడం బాధాకరమన్నారు.వేలాది మంది విద్యార్థులు కోర్సులు పూర్తిచేసి,ఉద్యోగ అవకాశాలు లేక ఖాళీగా ఉంటే..ప్రొఫెసర్లు మాత్రం ఐదేళ్ల వయో పరిమితిని పెంచాలని కోరడం హాస్యాస్పదం అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ..ప్రొఫెసర్ల వయోపరిమితిని పెంచొద్దంటూ డిమాండ్ చేశారు.ఒకవేళ అలాంటి ఆలోచన వస్తే,పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## స్త్రీశక్తితో తిరుగులేని శక్తిగా తెలుగింటి ఆడబిడ్డలు..!

### కారంపూడిలో కదంతొక్కిన మహిళలు. లోకం.! స్త్రీశక్తి విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి,జూలకంటి..! మహిళలకు ప్రత్యేక గౌరవం ఇవ్వాలి



**(నేటి శుభోదయ):** మహిళా సాధికారితకు కూటమి ప్రభుత్వం పెద్దపీత వేస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పురుద్ఘాటించారు. “ సూపర్ సిక్స్ - సూపర్ హిట్ “ లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా ఎదురు ఏర్పాటు చేసిన “ స్త్రీ శక్తి - మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం” విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 8 వేల మందికి పైగా మహిళలు ఈ సభకు తరలివచ్చి, మహిళల ఆర్థిక చేయూతకు సంస్కరణాత్మక సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతూభతెలిపారు ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం అంగన్వాడీలు, హెల్త్ డిపార్ట్మెంట్ , ఆశ వర్కర్, పిహెచ్సి డాక్టర్ ,పలు డిపార్ట్మెంట్ల నుండి హాజరయ్యారు డ్వాక్రా మహిళలు



## భారీ వర్షాలకు వంట నష్టం



ఏన్కూర్, నేటి శుభోదయం:: భారీ వర్షాలు అన్నదాతకు అపార నష్టాన్ని కలిగించాయి. ఏన్కూరు మండల వ్యాప్తంగా పలుచోట్ల పత్తి పంట తీవ్రంగా నష్టం జరిగిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంట భారీ వర్షాలకు పూత రాలిపోవడంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భారీ వర్షాలు పత్తి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, దీంతో పత్తి పూత రాలి ఎర్రబారి దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు వర్షాలతో అతలాకుతలమవుతుంటే గులాబీ పురుగుతో దిగుబడి తగ్గి రైతులకు నష్టం కలిగించే అవకాశం ఉందని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. భారీ వర్షాలకు పంట నష్ట అంచనా వేసి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## స్థానిక ఎన్నికలలో మెజార్టీ స్థానాలను గెలిపించుకుందాం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం,ఆగస్టు 29:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లోకల్ బాడీ ఎలక్షన్స్ దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరగబోయే లోకల్ బాడీ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని నాయకులకు కార్యకర్తలకు సలహాలు సూచనలు చేస్తూ మండలంలో జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు నెంబర్లతో సహా ప్రతిఒక్క స్థానంలో ఒక్కరే అభ్యర్థి నిలబడాలి ఆ నిలబడ్డ అభ్యర్థిని గెలిపించుకునే ప్రయత్నం చేయాలన్నారు...అలాగే ఓటర్ లిస్ట్ ల విషయమై నాన్ లోకల్ ఓట్లను గుర్తించి ఎంపీడీవో కి నివేదిక అందజేసి వాటిని ఎట్టి పరిస్థితుల్లో తొలగించే విధంగా చర్యలు తీసుకోమని చెప్పామన్నారు..అలాగే బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్ మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఒక్క అభ్యర్థిని గెలిపించుని సబితా ఇంద్రారెడ్డి కి బహుమతిగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన చేసిన

### పాలెపు విజయ వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 44 వ డివిజన్లలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు మేరకు 44 వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ చేతుల మీదుగా షేక్ హుస్సేనా (సి.పి.ఎం. పార్టీ) కుమార్తె షేక్ నజియా ఇందిరమ్మ ఇళ్లు కు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో 44 వ డివిజన్ వార్డు అధికారి, కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పథకం అందుకున్న వైరా ఏసిపి రెహమాన్





వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం 2024 నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించిన పోలీసు పథకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను వైరా ఏసిపి ఎం అబ్దుల్ రెహమాన్ ఉత్తమ సేవ పథకం పి సత్యనారాయణ అవార్డులు అందుకున్నారు. వివిధ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మరో నలుగురు పోలీసు అధికారులకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకాలు దక్కాయి. సేవ పథకం పొందిన వారిలో బి వెంకట రమణారావు, ఏఎస్ఐ జే వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఐ ఎన్ వెంకట్రెడ్డి ,ఏఎస్ఐ మహోన్నత సేవా పథకం సాధించిన సయ్యద్ హుస్సేన్ హెడ్ కానిస్టేబుల్ ఉన్నారు. ఇదే పద్యంలో శుక్రవారం ఈ పథకాలను అందించారు.

## 20 రోజులుగా ఇంటికి తిరిగి రాని వృద్ధుడు

### – పోలీసులకు ఫిర్యాదు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 29:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో...21.05.2025 సాయంత్రం 7 గంటలకు రవిరాల గ్రామం దేవేంద్రనగర్ కాలనీకి చెందిన చెల్ల సురేష్ ( వయసు 30 సంవత్సరాలు మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.సుమారు 20 రోజుల క్రితం తన తండ్రి చెల్ల కిషన్ కృష్ణ వయసు 60 సంవత్సరాలు తిరుపతికి వెళ్తున్నానని పొరుగువారికి చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయారని,ఆ తరువాత ఇంటికి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు.బంధువులు,పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఇంతకుముందు కూడా రెండు నెలల క్రితం తన తండ్రి ఇంటి నుండి వెళ్లిపోయి, అప్పట్లో మిస్సింగ్ కేసు నమోదు కాగా 15 రోజులకు తిరిగి వచ్చారని తెలిపాడు భాషలు: తెలుగు, హిందీ,దుస్తులు: తెల్లటి షర్ట్, నల్లటి ప్యాంటు.ఫిర్యాదు మేరకు పోలీసులు గా కేసు నమోదు చేసి,దర్యాప్తును వాసి కె.ఏ. తహేరా బేగంకి అప్పగించారు.

## మంథని లో పలు గణపతుల

## మండపాలను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని, ఆగస్టు- 29 (నేటి శుభోదయ) : మంథనిలోని రావులచెరువు కట్ట గణేష్ మండపంలో నిర్వహించిన గణపతి హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వివిధ వాడల లోని పలు గణపతులను



దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి పథకాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా దుష్టశక్తులను తరిమి వేసి ప్రభుత్వాన్ని ముందుకు నడిపే విధంగా చూడాలని భగవంతున్నీ కోరారు.రాష్ట్రంలో అనుకోకుండా భారీ వర్షాలు కురవడం వల్ల ఉత్తర తెలంగాణలో కొన్ని జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లిందని, అదేవిధంగా పంట పొలాల్లో నీరు చేరి రైతాంగం నష్టపోయిందని, నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వపరంగా పరిహారం చెల్లించి ఆదుకుంటాం అన్నారు.

# అక్రమకేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

### నాడు బిఆర్ ఎస్ హయాంలో అభివృద్ధి ప్రథమస్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను నేటి ప్రభుత్వ హయాంలో 64వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ

### పోరాడి తెలంగాణ సాధించుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు కేసులకు భయపడరు

### బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు -పగడాల నాగరాజు




ఖమ్మం, నేటి శుభోదయ ::: బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం కాదు అభివృద్ధికి ఆమడ దూరంలోకి పడిపోయి నగర ప్రజలు అవస్థలు పడుతున్నారని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ, మక్బూల్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో 48 వ డివిజన్ లోకి నీళ్ళు వస్తె జేసీబీ లతో కార్పొరేటర్ పనులు చేపిస్తే కాంగ్రెస్ నాయకులు వాళ్ళు చేసినట్లు ఫోటోలు దిగుతున్నారని విమర్శించారు. అంతే కాకుండా మేయర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేసి మా కార్పొరేటర్ మీద అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. అభివృద్ధికి ఒకటి కాదు 10 జేసీబీ లు పంపించి పని చేయండన్నారు. మీరు భయపడితే భయ పడటానికి మేము మామూలు కార్యకర్తలం కాదు బీఆర్ఎస్ కార్యకర్తలం నిత్యం పోరాటాలు చేసే పార్టీ కార్యకర్తలం అన్నారు. నగర జనాభా డెంగ్యూతో ఆసుపత్రి పాలు అవుతుంటే అర్థమవుతుంది కాంగ్రెస్ చేసే అభివృద్ధి ఎలా ఉందో అని ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమయంలో ప్రథమ స్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను 64 వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. మాజీ మంత్రి హరీష్ రావు కాలుపైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయలేని స్థితిలో పోలీసు వ్యవస్థ ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్లు 50 వేలు, లక్షకు అమ్ము కుంటున్నారని, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దొంగ పట్టాలు తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరికాదు. బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. వర్షపు నీళ్లతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని జేసీబీతో పని చేపిస్తుంటే కొంతమంది, వాళ్ళెవరో కూడా నాకు తెలియదు అల్లే సాయికిరణ్ అనే వ్యక్తి వచ్చి







మాతో వాగ్వాదానికి దిగారన్నారు. వారిద్దరిని ఆపేందుకు నేను వెళ్తే నన్ను పట్టుకొని తోట రామారావు ఖబడ్దార్ అని, అదేవిదంగా నన్ను రౌడీ షీటర్ అంటున్నారు, దానికి ముందున్న గతం గురించి తెలుసు కోండన్నారు. భగత్ సింగ్ వారసులు అంటున్నారు. మీరు కాదయ్య మేము, మా కుటుంబం భగత్ సింగ్ వారసులం అని అన్నారు. మీరు మమ్మల్ని ఏదైనా చేస్తా అంటే ఆ లోపే పని ముగిస్తాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే సమయంలో, ముగ్గు పోసే సమయంలో కానీ స్థానిక కార్పొరేటర్ గా ప్రోటోకాల్ ప్రకారం ఎందుకు పిలవలేదని నిలదీశారు. అభివృద్ధి చేస్తున్న మా పైన అక్రమ కేసులు పెట్టడం కాదు, మమ్మల్ని ఇబ్బంది కి గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, మాటేటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, పొన్నం వెంకటేశ్వర్లు, ఎర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, వంగల వెంకట్, చేతి కృష్ణ, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత జాగృతి ప్రధాన లక్ష్యం ఇంకా పని చేస్తున్నాం.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు ముందు వరుసలో ఉన్నాయి

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపాలిటీలో.. గంగాపురం కిషన్ రెడ్డి మాట్లాడుతూ...విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు ముందు వరుసలో ఉన్నాయని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్రం సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించినటువంటి బాలుర వసతి గృహం ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసమే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ప్రత్యేక




పాఠ్యాంశాలను రూపొందించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు తమదైన ముద్రను వేస్తున్నాయన్నారు.మిగతా అన్ని పాఠశాలలకు భిన్నమైన ప్రణాళికతో విద్యాబోధన సాగిస్తున్నాయని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ స్థాయిలో, ఏ సంస్థలో పనిచేస్తున్న జాతి ఐక్యత, జాగృతి ప్రధాన లక్ష్యాలుగా తమ నడవడికను కొనసాగిస్తారని తెలిపారు. ఈ వసతి గృహం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన వసతి సదుపాయాలను అందిస్తుందని ఇటువంటి సదుపాయాల ద్వారా విద్యార్థులు మరింత శ్రద్ధతో విద్యాభ్యాసం చేయగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , విద్యాపీఠం యొక్క తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగం సుధాకర్ రెడ్డి , విద్యాపీఠం నాదర్గుల్ అధ్యక్షులు రమేష్ గుప్తా , క్షేత్ర సేవ ప్రముఖ విద్వాన్ రెడ్డి , చీఫ్ అడ్వైజర్ సుందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి , కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు , కొండ కళ్యాణ్, జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, సంగ్ పరివార్ నేతలు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎం ఎల్ ఏ రాందాస్ నాయక్



వైరా, నేటి శుభోదయ ::: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వైరా నియోజకవర్గం లోని వైరా కొణిజర్ల ఏన్కూరు కారేపల్లి మండలాల్లో ముప్పుకు గురైన పంటలను వ్యవసాయ



అధికారులు సర్వే చేయాలని అధికారంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులను యుద్ధ ప్రాతిపదికన



మరమ్మత్తులు పూర్తి చేస్తామని తెలిపారు. వైరా మండల ముసలిమడుగు గ్రామంలో నీట మునిగిన పొలాలను వల్లపురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మునిగిపోయిన పంట పొలాలను రైతులతో కలిసి రామ్ దాస్ నాయక్ పరిశీలించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, శీలం వెంకట నర్సిరెడ్డి తదితర రైతులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ కాలనీలో ఘనంగా వినాయకుడి పూజలు



రాజేంద్రనగర్,ఆగస్టు29(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ సర్కిల్లోని ప్రశాంత్ కాలనీలో పొదుపు సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి పూజ కార్యక్రమాలు శుక్రవారం సాయంత్రంఎంతో ఘనంగా జరిగాయి. వేద పండితుడు మంత్రోచ్ఛరణలను మధ్య జరిగిన నాయకుడు పూజలో పొదుపు సంఘం సభ్యులు ఆర్.కమలేష్ కుమార్,ఎన్.శేఖర్,డి, ఆంజనేయులు, గణేష్,సిద్ధం శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, పి.వెంకటేష్, రమాకాంత్,రవీందర్ రెడ్డి,మల్లేష్,నరసింహ,కారుకొండ శ్రీనివాస్,నరసింహ కాలనీ సభ్యులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం తీర్థ ప్రసాదలను స్వీకరించారు.

## ఆదర్శ విద్యాలయంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**(నేటి శుభోదయ):** కేశంపేట తెలుగు భాష ఉన్నతికి అవిరళ కృషి చేయడంతో పాటుగా తెలుగు జాతి గొప్పదనాన్ని ఖండాంతరాలకు చాటి చెప్పిన బహుభాషా కోవిదుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని కేశంపేట మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయం ఉన్నత పాఠశాలలో తెలుగు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటరెడ్డి విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. పాలమీగడ కన్నా, చెరుకురసం కన్నా మధురమైనది మన తెలుగుభాష అని, ”దేశభాషలందు తెలుగులెస్స” అని శ్రీకృష్ణ దేవరాయలు ప్రవచిస్తే, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా ‘నికోలో డి కాంటీ’ పేర్కొన్నారని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




ఏన్కూరు, నేటిశుభోదయం:: ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఆయన చేసిన సేవలను కళాశాల ప్రిన్సిపల్ వివరించారు. శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాష వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి. తెలుగు భాష విశిష్టతను ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మీటి కోటి సింహాచలం విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు రమాదేవి ని శాలువా తో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కవిత, సుందర్ ,కృష్ణ ప్రసాద్, బాబులాల్ ,రామారావు, వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, లక్ష్మీనరసింహ, రమాదేవి, కిషోర్ బాబు, రాజన్న, శివ, నవీన్ కుమార్ , బోధ నేతర సిబ్బంది బ్రహ్మం, లావణ్య, మస్తాన్, శ్రీనివాస్, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండలంలో యువతి గల్లంతు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 29:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఇమాముగూడ గ్రామానికి చెందిన ఇంద్రబిషువర్మ శంకర్ (26) తన భార్య సంఘన కామి (20) కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎనిమిది నెలల క్రితం నేపాల్ రాష్ట్రం నుండి వచ్చి ఇమాముగూడలో నివసిస్తూ,భవానీ రెస్టారెంట్లో హౌస్ కీపింగ్ పనిచేస్తున్న దంపతులు 13.10.2024న ఉదయం ఇంట్లో ఉన్న సమయంలో,ఫిర్యాదుదారు బయటికి వెళ్ళి వచ్చేసరికి భార్య కనిపించలేదు. పరిసరాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో,తన మొబైల్ ఫోన్ (నంబర్: 7200627624) మరియు రూ.15,000 నగదుతో ఇంటి నుండి వెళ్లిపోయిందని తెలిసింది.కాల్ చేసినప్పటికీ మొబైల్ స్విచ్ ఆఫ్లో ఉందని తెలిపారు.తప్పిపోయిన మహిళ వివరాలు:వయస్సు: 20 సంవత్సరాలు,ఎత్తు: 5 అడుగులు,రంగు: తెలుపు,మాట్లాడే భాషలు: హిందీ, నేపాలి,దుస్తులు:టీ-షర్ట్, నైట్ ప్యాంట్. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు

## సాగర్ అందాలను తిలకించిన మంత్రి, ఎమ్మెల్యే



మాచర్ల: (నేటి శుభోదయ): కృష్ణా నది పరివాహక ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా మాచర్ల మండలం నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. గత కొన్ని రోజులుగా క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శుక్రవారం మాచర్ల పర్యటనలో ఉన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డితో కలిసి ఈ సుందర దృశ్యాన్ని తిలకించారు. కూటమి ప్రభుత్వానికి ప్రకృతి మద్దతుగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు.

## మాచర్లలో నేడు మున్సిపల్ సాధారణ సమావేశం




**(నేటి శుభోదయ):** ఈ నెల 30వ తేదీన మున్సిపల్ సాధారణ సమావేశం జరగనుంది. మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొంటారు. పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులను కోరారు.

## సారూ.. ఆ మార్గంలో హెచ్చరిక బోర్డులైనా పెట్టించరూ...

### ప్రాణాలు అరచేత పట్టుకుని ఆ రోడ్డులో ప్రయాణించాల్సిందే...

### ప్రాణాలు పోతే గాని అధికారులు పట్టించుకోరా...??



గోకవరం నేటి శుభోదయ..: గోకవరం నుండి తంటికొండ గ్రామానికి వెళ్లే రోడ్డులో ఉన్న చెరువు వద్ద నీరు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుమీద వేగంతో ప్రవహిస్తుండటంతో అటుగా వెళ్లే వాహనదారులు ప్రాణాలు అరచేత పట్టుకుని ప్రయాణిస్తున్నారు. అంత పెద్ద చెరువు ఉన్నప్పటికీ అక్కడ అధికారులు కనీసం హెచ్చరిక బోర్డులను గాని, రేడియం స్టిక్కర్లు గాని ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. కాలువ ప్రవహిస్తున్న చోట కనీసం రోడ్డుకు ఇరువైపులా రక్షణ కొరకు ఎటువంటి ఏర్పాట్లు చేయలేదు. నీటి ప్రవాహానికి ద్విచక్ర వాహనదారులు పొరపాటున జారిపడితే చెరువులో మునిగి ప్రాణాలు పోవడం తప్ప వేరే మార్గం లేదు. రోడ్డుకు ఇరువైపులా ప్రయాణికుల రక్షణార్థం ఎటువంటి రక్షణ గోడలు లేకపోవడంతో అటుగా ప్రయాణించడానికి భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ ప్రమాద భరిత రహదారిపైనే చిన్నారులు సైతం పాఠశాలలకు కాలినడకన వెళుతుంటారు. విద్యార్థులను ఈ మార్గం గుండా పాఠశాలలకు పంపడానికి తల్లిదండ్రులు సైతం వెనకడుగు వేస్తున్నారు. ఏదైనా ప్రాణ నష్టం జరిగితే గాని అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోరా అంటూ ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏ నష్టం జరగకముందే అధికారులు మేల్కొని, ఆ మార్గంలో ప్రయాణికుల రక్షణ కొరకు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు..



## కొత్వాల్ గూడ సమీపంలో నిర్మించనున్నారు...

## దీని నిర్మాణం డిసెంబర్ 2025లో ప్రారంభమవుతుంది.




నేటి శుభోదయ ప్రతినిధి హైదరాబాద్::కొత్వాల్ గూడ సమీపంలో నిర్మించనున్నారు...దీని నిర్మాణం డిసెంబర్ 2025లో ప్రారంభమవుతుంది. 225 కోట్ల ప్రాజెక్టులో అడ్వెంచర్ స్పోర్ట్స్, ఫ్లోటింగ్ విల్లాలు, లగ్జరీ హోటళ్ళు, వేవ్ పూల్స్, పార్కులు, సైక్లింగ్ ట్రాక్‌లు - ఫుడ్ కోర్టులు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది.. మరియు బీచ్‌సైడ్ ఫీల్ రావడానికి..సహజ సిద్ధమైన సరస్సు చుట్టూ కేంద్రీకృతమై ఉంటుంది. ఖర్చు 225 కోట్లు..

ప్రభుత్వ-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ ఆకర్షణలు:

ఫ్లోటింగ్ విల్లాలు మరియు స్టార్-కేటగిరీ హోటళ్ళు. బంగీ జంప్ తో సహా సాహస క్రీడలు. జంపింగ్, సెయిలింగ్, స్కేటింగ్ మరియు వింటర్ గేమ్స్. పార్కులు, సైక్లింగ్ ట్రాక్‌లు, ప్లే గ్రౌండ్స్. వినోదం మరియు విశ్రాంతి సౌకర్యాలు. థియేటర్లు, ఫుడ్ కోర్టులు, ఫౌంటెన్లు మరియు మోడర్న్ వేవ్ పూల్.

## తెలుగు వాడుక భాషోద్యమ పితామహులు

# గిడుగు రామ్మూర్తి పంతులు

### కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ



మచిలీపట్నం, ఆగస్టు 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : తెలుగు భాషను సరళీకృతం చేసి అభివృద్ధి చెందడానికి కృషి చేసిన మహనీయులు గిడుగు రామ్మూర్తి పంతులు గారని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. తెలుగు వాడుక భాషోద్యమ పితామహులు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్లోని మీకోసం సమావేశం మందిరంలో గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పండితులకు మాత్రమే పరిమితమైన తెలుగు భాషను సరళతరం చేసిన మహనీయులు గిడుగు రామ్మూర్తి పంతులు అని ప్రశంసించారు. వాడుక భాష ఉద్యమంతో ప్రతి తెలుగు వాడికి తెలుగు భాషను అందుబాటులోకి తెచ్చిన పితామహులు గిడుగు రామ్మూర్తి పంతులన్నారు.తెలుగు భాష అభివృద్ధి చెందడానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు.కృష్ణా జిల్లాలో గత సంవత్సరం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాలనలో కూడా తెలుగు భాషను వాడాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఆ ప్రకారం జిల్లా యంత్రాంగంలో తెలుగు అమలులో నిదానంగా పురోగతి మొదలైందన్నారు. చాలా ప్రభుత్వ శాఖలు నోటు దస్త్రాలు అన్నీ కూడా తెలుగులోనే సమర్పిస్తున్నాయన్నారు. అలాగే రానున్న రోజుల్లో అన్ని ప్రభుత్వ శాఖలు మరింత ఎక్కువగా పాలనలో తెలుగు అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో రాధిక, పలువురు కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరోరా లీగల్ కాలేజీ గణపతి పూజలో పాల్గొన్న

### టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 29:): రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడలోని అరోరా లీగల్ కాలేజీలో నిర్వహించిన గణపతి పూజ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ:- చదువుతోపాటు దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత లా విద్యార్థుల పైన ముఖ్యంగా ఉంది.సమ సమాజ నిర్మాణంలో అందరూ సమానులనే విషయాన్ని సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషకరం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో రమేష్ గౌడ్,కర్ణాకర్,శివతేజ,అరుణ్ కుమార్,ప్రేమ్ కుమార్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని,ఆగస్టు-29 (నేటి శుభోదయ) : పెద్దపల్లి జిల్లా మంథని మునిసిపాలిటీలో సిడిపి నిధులు రూ. 48 లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథం, ఫ్రీజర్ బాక్స్ ను మంథని గాంధీ చౌక్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. మంథని మున్సిపాలిటీ ప్రజలకు చివరి మజిలీలో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుడుదుల వెంకన్నా, కాచే శేశి భూషణ్, శ్రీపతి బాణయ్య, రావికంటి సతీష్, నక్క నాగేంద్ర, కొండ శంకర్, ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కారంపూడి

# ఘనంగా తెలుగు భాష దినోత్సవ సంబరాలు

మా తెలుగు తల్లి మల్లెపూదండ

ప్రపంచ దేశాల్లో అత్యధిక

వాడికి భాష తెలుగు భాష

అన్ని భాషల్లో తెలుగు

భాష15 స్థానం

గిడుగు వెంకటరామ

రామ్మూర్తి పుట్టినరోజు

**(నేటి శుభోదయ):** పల్నాడు జిల్లా కారంపూడి మండలం లో స్థానిక సెయింట్ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తెలుగు భాషా



దినోత్సవం కార్యక్రమంనిర్వహించారు.మహనీయుడు పుట్టినరోజు. తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడుగిడుగు వెంకట రామమూర్తి పంతులుగారిపుట్టినరోజునే (1863 ఆగష్టు 29 - 1940 జనవరి 22 ) తెలుగుభాషకి పండుగ రోజుగా జరుపుకుంటున్నాము.



చిన్ననాటి నుండి పాక్షిక అంధత్వం ఉన్నా (ఒక్క కన్నుతోనే చూడగలగడం) వ్యావహారిక తెలుగు భాష కోసం ఆయన దాదాపు 40 ఏళ్ళు చేసిన పోరాటం అత్యంత శ్లాఘనీయం. అప్పటి వరకు తెలుగు సాహిత్యంలో, పాఠశాల పుస్తకాలలో కేవలం గ్రాంథిక భాష మాత్రమే ఉండేది. గ్రాంథిక భాష కేవలం పండితులకి మాత్రమే అర్థమయ్యే భాష అని, కానీ ప్రజలందరికీ అర్థమయ్యేలా, అందరూ రోజూ మాట్లాడుకునే వాడుక భాషలోనే పుస్తకాలలో రచనలు, పాఠ్యాంశాలు ఉండాలని , అన్ని వ్యవహారాలు వాడుక భాషలోనే జరగాలని గిడుగు గారు ఉద్యమం మొదలు పెట్టి సఫలీకృతులయ్యారు. ఆయన గ్రాంథిక వాదులతో జరిపిన పోరాటం వల్లనే నేటి వాడుక తెలుగు భాష పరిపుష్టమయిందిబీ సులువుగా అందరికీ చేరువ అయింది. ఈ కార్యక్రమానికి ప్రతిదిగా రెవరెండ్ ఫాదర్ మరి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంత చక్కనిదోయి ఈ తెనుగుతోట! ఎంత పరిమళమోయి ఈ తోటపూలు!' అనుకొని మురిసిపోయారు కందుకూరి రామభద్ర కవి. 'నా అక్షరాలు వెన్నెల్లో ఆడుకొనే అందమైన ఆడపిల్లలు' అన్నారు బాలగంగాధర





తిలక్. 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని కన్నడ రాజ్య ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు పొగిడారు. ప్రముఖ తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి 'సుందర తెలుంగు గీతం పాడుకుంటూ పరవశిద్దాం' అని మైమరచిపోయారు. మరి పరభాష వారే మెచ్చుకున్న మన తేట తెలుగులోని తీయదనాన్ని మన పిల్లలకి రుచి చూపించమా? "మన సంస్కృతిని, సంప్రదాయాలను మాతృభాష ద్వారా మాత్రమే సరిగ్గా అర్థం చేసుకోవచ్చు. విదేశీ భాషల మోజులో పడి మన భాషలని నేర్చుకోకపోవడం మన స్వతంత్రతని కోల్పోవడమే" . మన అమ్మభాష నుండే మొదలు అవుతుంది. కేవలం ఉద్యోగార్థమై అవసరమయ్యే కొంత ఆంగ్లం కోసం మన తేనెలూరు తెలుగు భాషని చులకన చేసి, పక్కన పడేసి, ముందు తరాలకి ఆ మాధుర్యం దూరం చేసిన పాపం మూటగట్టుకుంటామో లేదా మన పిల్లలకి భాషపై మమకారం పెంచేలా చేస్తామో అంతా మన చేతుల్లోనే ఉంది తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఆటలు, పోటీలు, పొడుపు కథలు, వేషధారణ తెలుగు వస్త్రాలంకరణ, సంప్రదాయాలు నృత్య ప్రదర్శన చేయడం జరిగింది ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వ విఘ్నాలు తొలగిపోవాలి

### వినాయక మండపాల్లో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక పూజలు





నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: ప్రతి ఇంటా సర్వ విఘ్నాలు తొలగాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. వినాయకచవితి సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మండపాలను శుక్రవారం ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో వినాయక విగ్రహాలకు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా అన్నదానం చేసి, వారిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయకచవితి పండుగ సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ పండుగ ద్వారా ఐకమత్యం పెరుగుతుందని, పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.



## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు

# మరో మూడు నెలల పొడిగింపు

I&PR

నేటి శుభోదయ ప్రతినిధి అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు, 1 సెప్టెంబర్, 2025 నుండి 30 నవంబర్, 2025 వరకు లేదా నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
GOVT OF AP
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT
సత్యమేవ జయతే

## విఘ్నేశ్వరుని సమక్షంలో

## నేనే మీ ధైర్యం ట్రైలర్ను ఆవిష్కరించిన

## పిన్నమనేని, యలవర్తి, బూరగడ్డ



గుడివాడ ఆగష్టు 29( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) క్షుద్ర శక్తులను నమ్ముకుంటే జీవితాలు నాశనమవుతాయని, సాయిబాబా ను నమ్ముకున్నవారికి అంతా మంచే జరుగుతుందనే నేపథ్యంలో నిర్మించిన నేనే మీ ధైర్యం చిత్రం విజయవంతం కావాలని అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, ఎన్. టి. ఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరరావు, జనసేన పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంతులు కోరారు. శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో నేనే మీ ధైర్యం సినిమా ట్రైలర్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఆర్. కె. క్రియేషన్స్ పతాకం పై నిర్మించిన నేనే మీ ధైర్యం చిత్రం కథ, చిత్రానువాదం, మాటలు, డి. ఓ. పి., నిర్మాత, దర్శకుడు రాము కత్తుల కష్టపడి గుడివాడ పరిసర ప్రాంతాలలో పెదపారుపూడి సాయిబాబా ఆలయంలో భూషణగుళ్ల, ఈడులమాద్దాలి గ్రామాలలో ఈ ప్రాంత కళాకారులతో చిత్రాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. చిత్రం మంచి లాభాలు రావాలని మరిన్ని చిత్రాలు రాము లాంటి యువకుడు నిర్మించాలని అన్నారు. సాయిబాబా గా అజయ్ నారగాని, నానాజీగా మోర్ల కామేష్ గౌడ్, క్షుద్రమాంత్రికుడుగా రమేష్, బాబా భక్తులుగా చక్రవర్తి మల్లిపూడి, బాలాజీ లు,దయ్యాలుగా లక్ష్మి, ధన్వంత్రి దేవి, బాజీ, గోగం రామారావు, సాయిబాబా ఆలయ పూజారిగా వెంకటేశ్వరరావు లు నటించిన నేనే మీ ధైర్యం వినాయక చవితి రోజున విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ట్రైలర్ ను మాతో ప్రారంభింపచేయడం సంతోషంగా ఉందన్నారు. నేనే మీ ధైర్యం లో నటించిన నటీ నటులు అందరికి అభినందనలు తెలిపారు.

## అందెల నివాసానికి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 29:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లో..కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ పర్యటనలో భాగంగా... రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.





## కారంపూడి లో జరిగిన స్త్రీ శక్తి భారీ సభకు విచ్చేసిన

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

### సగవర్వంగా దుశాలువాళ్ళతో సత్కరించిన బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు

### శెట్టి హనుమంతరావు టిడిపి నాయకుడు, శేషగిరిరావు



**(నేటి శుభోదయ):** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి కేంద్రంలో ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి భారీ సభకు విచ్చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి గారిని కలిసి శాలువాలతో సత్కరించారు కూటమి ప్రభుత్వంలో స్త్రీ శక్తి ఉచిత బస్ ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ ఇలాంటి పథకాలను అందరికీ సకాలంలో అందిస్తున్న కూటమి ప్రభుత్వం చాలా సంతోషంగా ఉందన్నారు సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం సక్సెస్ చేసిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ క్రమంలో శెట్టి హనుమంతరావు మరియు శేషగిరిరావులు కలిసి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికి శాలువాలతో సన్మానించారు



## పుష్పలత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**(నేటి శుభోదయ):** వినుకొండ పట్టణం కళ్యాణపురి కాలనీలో ఈనెల 21వ తేదీన దోపిడి దొంగల చేతిలో దారుణంగా హత్యగావించిన ఆలపాటి పుష్పలత కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు శుక్రవారం పరామర్శించారు. మృతురాలి భర్త ఆలపాటి రవిని పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. రవి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, దోపిడి దొంగలను కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. చీఫ్ విప్ జీవి వెంట కూటమి నాయకులు ఉన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దంపతులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల ఎస్ ఆర్ గార్డెన్ నందు టేకులపల్లి ఎఫ్ ఎస్ సిఎస్ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి సోదరుడు విజయ్ భాస్కర్ రెడ్డి కుమారుడు విక్రమ్ రెడ్డి-హిమజా రెడ్డి వివాహ రిసెప్షన్ కు తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దంపతులు హాజరై వదువరులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,సతీమణి వసంత లక్ష్మి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జే సి కృష్ణ, జిల్లా మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి,సీనియర్ నాయకులు అమరగాని వెంకన్న,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ సర్పంచ్ మెంటం రామారావు, చెరుకూరి ప్రదీప్, పిన్ని కోటేశ్వరరావు, నాయకులు తాత వెంకటేశ్వర్లు,షకీనా,మాటేటి కిరణ్,సత్యవర్ధన్ రెడ్డి,దయాకర్,ఉస్మాన్, ఆరెంపుల వీరభద్రం,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సమయం వృధా చేయకుండా కష్టపడి చదవాలి

**24 ఏండ్లుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాం.**

**శ్రీ దత్త కళాశాల ఛైర్మన్ పాండురంగారెడ్డి.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 29: శుక్రవారం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని శ్రీ దత్త ఇంజనీరింగ్ విద్య సంస్థల ఛైర్మన్ పాండు రంగారెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడలోని శ్రీ దత్త ఇంజనీరింగ్ విద్యాసంస్థ బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థుల మరియు తల్లిదండ్రుల ఓరియెంటేషన్ కార్యక్రమం ఘనంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్లూరల్ టెక్నాలజీ డైరెక్టర్ బాను ప్రకాష్ రెడ్డి



హాజరై మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య నాలుగేళ్లను వృథా చేయకుండా విజ్ఞానాన్ని పొందాలన్నారు. శ్రీ దత్త ఇంజనీరింగ్ విద్య సంస్థల ఛైర్మన్ పాండు రంగా రెడ్డి మాట్లాడుతూ గత 24 ఏండ్లుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నతంగా స్థిర పడ్డారని తెలిపారు. విద్యార్థులు 90శాతం నాలుగేళ్ల తరగతులకు హాజరై విద్యను అభ్యసించాలన్నారు. వారికి అత్యుత్తమ అధ్యాపకులతో బోధన చేస్తున్నామన్నారు. ఇక్కడ ర్యాగింగ్ కు, డ్రగ్స్ కు తావు లేకుండా విద్యను అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి ప్రాంతీయ భాషతో పాటు ఇంగ్లీష్ లో ప్రావీణ్యం పొందాలన్నారు. ఇంగ్లీష్ బాగా వస్తే మంచి కంపెనీల్లో, ఇతర దేశాల్లో ఉన్నత ఉద్యోగాలు పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని మరవకుండా వారి కష్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాలుగు సంవత్సరాలు కష్టపడి చదివితే ప్రతి ఒక్కరు సక్సెస్ అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మూగజీవాలకు పొంచి ఉన్న ముప్పు

**కోలాన్ గూడలో.. పొంచి ఉన్న ప్రమాదం...**

**మూగజీవాలకు రక్షణ లేకుండా పోతున్న వైన్యం**

**ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని కోలాన్ గుడా గ్రామంలో.. ఒక కౌలుకు తీసుకొని రైతు వ్యవసాయం చేస్తున్న పొలంలో.. ట్రాన్స్ఫారం ఉండడం మరియు కరెంటు తీగలు కిందికి ఉండడంతో భయాందోళనలతో.. రైతు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు వేడుకోవడం జరుగుతుంది మరియు అక్కడ ఏవైతే ట్రాన్స్ఫారం మరియు ఆ కరెంటు స్తంభాలకు ఉన్న వైర్లు కిందికి అయితే ఉన్నాయో అవన్నీ తొలగించే ప్రయత్నం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు లేనియెడల... పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని రైతు తెలియజేయడం జరిగింది గ్రామస్తులు సైతం ఇలాంటివి తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు

## బాలాపూర్ గణేష్ ప్రత్యేక పూజల్లో ప్రజా తీర్పు రిపోర్టర్,ఎమ్మార్పీఎస్ నాయకులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29 :): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ నగర పంచాయతీ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో వెలసిన గణేశ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై.యాదగిరి, జల్‌పల్లి మున్సిపల్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ వై.శివకుమార్, బాలాపూర్ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు జి.ఆర్.దానయ్య, సీనియర్ నాయకులు వై.నరసింహ తదితరులు పాల్గొని గణనాథుని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.

## పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు

**పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం- 2024, నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను ఉత్తమ సేవ పతకం పొందిన వారిలో ఎం. అబ్దుల్ రహీమాన్ (ఏసిపి వైరా), పి.సత్యనారాయణ (ఎస్సై ఐటీ కోర్) వున్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మరో నలుగురు పోలీసు అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకాలు దక్కాయి. సేవాపతకం పొందిన వారిలో బి.వెంకటరమణారావు (ఏఎస్సై), జె.వెంకటేశ్వర్లు (ఏఎస్సై), ఎన్.వెంకట రెడ్డి (ఏఎస్సై), మహోన్నత సేవ పతకం సాధించిన ఎస్ కే సయ్యద్ హుస్సేన్ (హెడ్ కానిస్టేబుల్) వున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేసి అభినందించారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిన చేసిన మంత్రి

**1కోటి 20లక్షల విలువ గల చెక్కుల పంపిణీ**

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



మంథని, ఆగస్ట్-29 (నేటి శుభోదయ) : పెద్దపల్లి జిల్లా మంథనిలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతులమీదుగా లబ్ధిదారులకు 1కోటి 20 లక్షలు విలువచేసే చెక్కులు పంపిణీ చేశారు. మంథని మండలం లో 84 కల్యాణ లక్ష్మి చెక్కులతోపాటు, మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన 101 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంత్రి శ్రీధర్ బాబు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడుదల వెంకన్న, ఆయా మండలాల తాసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# మణికొండ మున్సిపాలిటీ గత పాలకమండలి నిర్లక్ష్యంతోనే ఈ రహదారులకు పట్టిన దుస్థితి:సీతారాం ధూళిపాళ

**ఇప్పుడైనా అధికారులు స్పందించి వర్షాలకు పాడిన రోడ్లను మరమ్మతులు చేపట్టండి.**

**వినాయక నిమజ్జనానికి అధికార యంత్రాంగం స్పందిస్తారా లేక?, పడుకుంటారా:సీతారాం ధూళిపాళ**




రాజేంద్ర నగర్,ఆగస్టు29(నేటి శుభోదయ): మణికొండలో దాదాపు భారీ వర్షాలకు అన్ని రహదారులు గుంతల మయంగా



మారడం వినాయక చవితి నిమర్జన ఉత్సవాలు చేయాలంటే రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని మణికొండ మునిసిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దూలపల్లి సీతారాం హెచ్చరించారు.శుక్రవారం మణికొండ మునిసిపాలిటీలోని ఈ మధ్య కురిసిన వర్షాలకు రహదారులన్నీ దెబ్బతినడం జరిగిన విషయాన్ని మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పర్యవేక్షణ ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా అధికారుల నిర్లక్ష ధోరణికి పరాకాష్టగా,ప్రజా సొమ్ము దుర్వినియోగం పరచడమేనని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలిపారు.చింతచెట్టు మొదలుకొని నెక్నంపూర్ రహదారి గుండా మణికొండ అల్కాపూర్ టౌన్ షిప్ పరిసర ప్రాంతాలలో భారత రాష్ట్ర సమితి మణికొండ స్థానిక నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ



చేపట్టడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎక్కడ పడితే అక్కడ కుప్పి తొట్టి మాదిరిగా కేబుల్ వైర్ లు పడి ఉండడం,గుంతల మయమైన రహదారిలో ఎ సమయంలో ఏమి జరుగునొ అని ద్విచక్ర వాహన దారులు బయ బ్రాంతులతో వాహనాలు నడిపిస్తున్నారని ఆరోపించారు.కావున మునిసిపల్ అధికారుల పర్యవేక్షణ నిమిత్తం వెంటనే నిద్రమత్తులోంచి మేలుకొని ప్రజా సంక్షేమ కోరకు రహదారులు బాగు పరచాలని డిమాండ్ చేశారు.కుప్పితొట్టి మాదిరిగా మారిన స్థలాలను శుద్ధి పరచాలని కోరారు.నెక్నంపూర్ సరస్సు వినాయక నిమజ్జనం కోసం మునిసిపల్ సిబ్బంది చేపట్టిన పనులను పరిశీలించారు.అత్యంత బాధాకర విషయం ఏమిటంటే గత పాలకుల చేసిన అభివృద్ధి కారణంగా ఎంతో భక్తి శ్రద్ధలతో నవరాత్రులో గణనాథుని పూజించుకోవడం జరిగిందన్నారు.అయితే నేటి పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆ గణనాథుని నెక్నంపూర్ చిన్న చెరువుకు సంబంధించిన మురికి నీటి సరస్సులో నిమజ్జనం చేయడం దురదృష్ట కరమని



అన్నారు.అందుకు పూర్తి బాధ్యతగా రెండు జాతీయ పార్టీలు జత కూడి ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి అత్యంత పవిత్రమైన గణనాధునికి ఒక మంచినీటి కొలను నిర్మించక పోవడం దురదృష్టకరం అన్నారు.ఇందుకు గత పాలక మండలి సభ్యులు,మునిసిపల్ అధికారుల నిర్లక్ష ధోరణి కారణం కాగా,మంచి నీటి సరస్సు కాస్తా వీరి అశ్రద్ధ వలన మురికి నీటి సరస్సుగా మారిందని తమ బాధను వెళ్ళకక్కుతూ సూచించారు.కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,ఏర్పుల శ్రీకాంత్,యాలాల కిరణ్,మాల్యాద్రి నాయుడు, రాజేంద్ర ప్రసాద్,భాను చందర్, ఆరిఫ్ మహమ్మద్,సుమనళిని,బాబు రావు,దస్తగిరీ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ ఆర్ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కుంకుమ పూజ వేడుకల్లో పాల్గొన్న మహిళా భక్తులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం టిఆర్ ఆర్ హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాల్లో





భాగంగా ఉత్సవ కమిటీ వారు శుక్రవారం మహిళా భక్తులు అత్యంత ప్రీతిగా చేసే కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కుంకుమ పూజా కార్యక్రమంలో మహిళలు అధికం సంఖ్యలో పాల్గొని ఆ గణనాధుని దైవ దర్శనముతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తోట గోవిందమ్మ రామారావు దంపతులు ఆ గణనాథుని దర్శనం చేసుకొని కుంకుమ పూజలో పాల్గొన్న మహిళా మణులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ప్రతి ఒక్క అధికారి విధులను పకడ్బందీగా నిర్వహించాలి**

**ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మంథని/పెద్దపల్లి, ఆగస్టు-29 (నేటి శుభోదయ) : పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (పాడైన) ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ కు ఘన సన్మానం చేసిన కార్యాలయ సిబ్బంది



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆగస్టు 31 న ఉద్యోగ బాధ్యతల నుండి విరమణ పొందబోతున్న డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ కి వారి కార్యాలయ సిబ్బంది కలెక్టర్ కార్యాలయంలోని సంక్షేమ శాఖ కార్యాలయంలో శ్రీనివాస్ వెక్కిరాల సూపరింటెండెంట్ అధ్యక్షతన శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు కే సత్యనారాయణ మాట్లాడుతూ నేను ఉన్నత శిఖరాలకు అందుకోవడం అందరి మన్ననలు పొందటం వెనుక కార్యాలయ సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారుల యొక్క సహకారం మరువలేనిదని అన్నారు. ఇదే విధంగా మీరు కూడా కార్యాలయానికి వచ్చిన ప్రజలకు సకాలంలో న్యాయం జరిగే విధంగా పనిచేసి పెట్టాలని సూచించారు. నేను ఉన్నత స్థానానికి చేరుకోవటం వెనుక తల్లిదండ్రులు, భార్య వసంత యొక్క సహకారం మరువలేనిదని వారికి కృతజ్ఞతలు తెలిపారు. పేదవారి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే నా ఆకాంక్ష వారికోసం అహర్నిశలు శ్రమించానని తెలిపారు. మీరు కూడా ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రభుత్వం నా సేవలను గుర్తించి అవార్డులు రివార్డులతో సత్కారాలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్లు ఎండి రహీముద్దీన్, శ్రీనివాస్ సముద్రాల, సీనియర్ అసిస్టెంట్లు వంగా వెంకటేశ్వర్లు, ఎండి అస్లాం ఖాన్, శంకర్ వేముల, జూనియర్ అసిస్టెంట్లు రాకేష్ పోకల,టి వెంకటేశ్వర్లు,యం విజయలక్ష్మి ఆర్ రమాదేవి, ప్రీతి, ప్రశాంత్ మహేష్, రవి, కిరణ్, కే రమ్య, డిపిఓ కళ్యాణ్ చక్రవర్తి, రికార్డు అసిస్టెంట్ దోతుల వసంతరావు, అటెండర్లు సిహెచ్ సీతారాములు, కే సునీత, రాచూరి ఒదేలు, శ్రీనివాసు, ఎలిశమ్మ, బుర్రి వినోద్, మౌలానాబి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యంగా పితామహుడు అని పిసిసి మెంబర్ ధర్నాల కోట శ్రీను



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు, ఆగస్టు 29 (నేటి శుభోదయ) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యంగా పితామహుడు అని ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేత, పిసిసి మెంబర్ ధర్నాలకోట శ్రీను అన్నారు.భారత రాజ్యాంగం కోసం ముసాయిదా కమిటీ (డ్రాఫ్టింగ్ కమిటీ) చైర్మన్ గా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను నియమించి నేటి 78పూర్తయిన సందర్భంగా ప్రత్తిపాడు అంబేద్కర్ కళామందిర్ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కందిమల్ల సామ్యులు, దాసరి సత్తిబాబు, సోర్నపూడి కోటేశ్వరరావు, మూరా రాంబాబు, మేడిపాటి కృష్ణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

**జల దిగ్బంధంలో చిక్కుకున్న గ్రామాల సందర్శన**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 29(నేటి శుభోదయ): ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద తాకిడికి గురైన ప్రాంతాలలో సహాయక చర్యలను ముమ్మరం చేశామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ కారణంగా జల దిగ్బంధంలో చిక్కుకున్న కొప్పర్గ - హంగర్గ,సాలూర - ఖాజాపూర్ గ్రామాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు.వరద తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ముంపునకు గురైన గ్రామాల ప్రజలను బోట్ లు,ట్రాక్టర్లు,జేసీబీల సహాయంతో పునరావాస శిబిరాలకు,సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్,ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పునరావాస శిబిరాలలో ఆశ్రయం ఉంటున్న వారికి భోజనం,మంచినీరు వంటి సదుపాయాలు కల్పించాలని,ముంపు గ్రామాలలో ఎవరు కూడా చిక్కుబడిపోకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు.ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అధికారులు,సిబ్బంది అందరూ వరద బాధితులకు సహాయంగా నిలుస్తూ,వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని,ప్రభుత్వ యంత్రాంగం యావత్తూ వారి వెంటే ఉందన్న భరోసాను కల్పించాలని హితవు పలికారు.ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురైన వరి,సోయా,పత్తి,కంది తదితర పంటలను కలెక్టర్ పరిశీలించారు.వరద నీటి ఉద్ధృతి తగ్గిన వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే జరిపించి పంట నష్టం అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపుతామని బాధిత రైతులకు తెలిపారు.ప్రస్తుతం ప్రాణ నష్టం,ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ,వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగించడంపై దృష్టిని కేంద్రీకరించామని అన్నారు. శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తడం వల్ల బ్యాక్ వాటర్ కారణంగా ఆయా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ద్వారా 5 లక్షల క్యూసెక్కుల పైచిలుకు వరద జలాలను ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి వదులుతున్నామని తెలిపారు.దీనివల్ల ముంపు గ్రామాల్లో బ్యాక్ వాటర్ తగ్గి,శుక్రవారం సాయంత్రం నాటికి జలదిగ్బంధం నుండి బయటకు వస్తాయని కలెక్టర్ తెలిపారు.ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు,7వ బెటాలియన్ పోలీసు బృందాలు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయని,వరద తగ్గిన వెంటనే దెబ్బతిన్న రోడ్లు,విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సదుపాయాలు పునరుద్ధరిస్తామని అన్నారు.భారీ వర్షాలతో వరద ఉద్ధృతి కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,ఏసీపీ రామారావు తదితరులు ఉన్నారు.





నేటి శుభోదయ

శనివారం - 30 - ఆగస్ట్ - 2025

# 18 సంవత్సరాలుగా ఉచిత ఓపి సేవలు అందిస్తున్న డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు

## పలువురి డాక్టర్లకు ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ గోంగూర

## పేద ప్రజలకు ఉచితంగా చూడడమే ఆనందాన్నిస్తుంది

## డాక్టర్ తో నేటి శుభోదయ దినపత్రిక ఎడిటర్ ప్రత్యేక ఇంటర్వ్యూ

ఖమ్మం, ఆగష్టు-29 (నేటిశుభోదయ): హాస్పిటల్ కు వెళ్లామంటే రిసెప్షన్లో పేరు రాయించుకొని డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు చెల్లించడం తెలిసిందే. డాక్టర్ రోగిని పరీక్షించి అవసరమైన టెస్ట్ లు రాయడం, రిపోర్టులు వచ్చాక మందులు రాసివ్వడం తెలిసిందే. అయితే ఖమ్మంలోని ఓ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుడు మాత్రం ఫీజు తీసుకోకుండా పేషెంట్ లను చూస్తుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అదీ గత 18 ఏళ్లుగా కేవలం రూపాయి ఫీజు తీసుకోకుండా సేవలు అందించడం అబ్బురపరుస్తోంది. వివరాల్లోకెళితే..





ఖమ్మం నగరంలోని శ్రీరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఎమర్జెన్సీ సేవల విభాగంలో సేవలు అందించే వైద్యుడు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు గత 30 ఏళ్లుగా ఖమ్మం లో వైద్య సేవలు అందిస్తున్నారు. మొదట్లో అందరు వైద్యుల్లా ఫీజు తీసుకునే ఆయన తనవద్దకు అత్యవసర వైద్యం పాము కాటు, ప్రమాదాలు, పాయిజన్ కేసులు, ఇలా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎంతో ఆతృతతో వచ్చే పేషెంట్ లు, వారిని కాపాడుకోవాలని ఆరాటపడే వారి కుటుంబీకులను ఆపరిస్థితుల్లో చూసి చలించిపోయే వారు. దాంతో ఆయనవారి వద్ద ఫీజు తీసుకోవాలనే ఆలోచననే వదిలేశారని చెపుతున్నారు. అంతేకాదు అత్యవసర పరిస్థితుల్లోని వైద్యానికి తక్షణ చర్యలు చేపట్టి, ప్రాణాలు కాపాడే ప్రయత్నంలో నూరు శాతం నిస్వార్థంగా పనిచేస్తున్నామని చెపుతున్నారు. అయితే ఇటీవల కాలంలో విజృంభిస్తున్న వైరస్ లు, వింత జబ్బులు, కార్డియాక్ అరెస్ట్ లు, కరోనా తర్వాత సడన్ గా పంజా విసరడం చూస్తున్నాం. ఎప్పుడు ఎవరికి ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో పేషెంట్ ప్రాణాలకు ప్రమాదం సంభవించిన సమయంలో హాస్పిటల్స్ పై జరుగుతున్న దాడులు చూస్తున్నాం. ఈ పరిస్థితులపై

## నేటిశుభోదయ దినపత్రిక ఎడిటర్ తో... ముచ్చటించిన డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఏమంటున్నారో చూద్దాం.

## నమ్మకం ముఖ్యం





మనం ఏపని చేసినా నమ్మకంతో చేస్తే మంచి ఫలితాలు వాటంతట అవే వస్తాయనే విషయం అందరికీ తెలిసిందే. నాలుగు దశాబ్దాల వెనక్కి వెళితే, వైద్యశాలలు చాలా తక్కువగా ఎక్కడో ఒకటి ఉండేది. ఏదైనా అనారోగ్య సమస్య వస్తే చెయ్యి పట్టుకొని నాడి చూసి వైద్యుడు కొన్ని మందులు ఇచ్చి పంపించేవారు. దాంతో ఆ సమస్య తగ్గిపోయేది. వైద్యుడిని సాక్షాత్తు ప్రాణం కాపాడే నారాయణుడిగా ప్రజలు నమ్మేవారు. ఆయన చెయ్యి పట్టుకొని చూసి కుశల ప్రశ్నలు వేయడంతోనే సగం జబ్బు నయమైనట్లు భావించేవారు. ఉదాహరణకు ఆరోజుల్లో పలానా డాక్టర్ చూశారంటే ఇక నీకు తిరుగులేదురా అనేవారు. అదే వైద్యుడి పట్ల పేషెంట్ లకు ఉండే నమ్మకం. ఈ రోజుల్లో ఆ నమ్మకం కొరవడటం వల్లే ప్రజలు వైద్యులను నమ్మక పోవడం, ఇటీవల హాస్పిటల్ లపై పెరుగుతున్న దాడులు అంటారు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు.






## రూపం మార్చుకుంటున్న వైరస్ లు.. పరేషాన్ అవుతున్న వైద్యులు..

పేషెంట్ లు కొన్ని సందర్భాల్లో అసహనానికి గురవుతుండడం ఇటీవల సర్వ సాధారణంగా మారుతోంది. దానికి ప్రధాన కారణం రూపం మార్చుకుంటున్న వైరస్లే అని డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు అంటున్నారు. డాక్టర్ అనే వాడు కూడా సాధారణ ప్రజల నుండి వచ్చేవాడే. ఆయన దేవుడు కాదు.
























కానీ ఇటీవల చిన్న వైరస్లే మనిషి ప్రాణాలు తీస్తుండడం చూస్తున్నాం. చిన్న జ్వరానికి పెద్దపెద్ద పరీక్షలు చేయాల్సి వస్తోంది. ఒకప్పుడు ఒక వ్యాధికి ఒక మెడిసిన్ లేదా కాంబినేషన్ మెడిసిన్స్ ఉండేవి. ఇప్పుడు వస్తున్న కొత్త కొత్త వైరస్లకు మందులు ఇవ్వాలంటే దాన్ని ధ్రువీకరించుకోవడానికి ఎన్నో పరీక్షలు చేయాల్సి వస్తోంది. అంత మాత్రం చేత వైద్యుడు అనవసరంగా వైద్య పరీక్షలు ఎక్కువ గా చేస్తున్నారు అనుకుంటే పొరపాటే. వ్యాధి నిర్ధారణ కాకుండా మెడిసిన్ ఇవ్వలేం. కొన్ని సందర్భాల్లో వ్యాధి తీవ్రతను బట్టి హాస్పిటల్లో అడ్మిషన్ ఇచ్చి అబ్జర్వేషన్ లో ఉంచాల్సిన పరిస్థితి ఉంటుంది. అటువంటి సమయంలో పేషెంట్ అటెండర్స్ కూడా వైద్యులతో సహకరించాలి. కానీ ఈ రోజుల్లో పేషెంట్ కోలుకున్నా సమస్యే, పోతే మరొక సమస్య అన్నట్టుగా పరిస్థితులు తయారయ్యాయి. కొంతమంది పేషెంట్ కుటుంబీకులు అన్ని పరీక్షలు చేసి రిపోర్టులు నార్మల్ అని వస్తే దానికి కూడా హాస్పటల్ నే నిందిస్తున్నారు. ఏమీ లేని దానికి ఇన్ని టెస్టులు చేయించారనే అభియోగం మోపుతున్నారు. పేషంట్ రిస్క్ అయిన సందర్భంలో మాత్రం, ఎన్ని డబ్బులు ఖర్చయినా భరించేవాళ్ళం పేషెంట్ ప్రాణాలు హాస్పటల్ వాళ్ళు కాపాడలేకపోయారని అంటుంటారు. ఇక్కడ వైద్యుడు ఎప్పుడూ కావాలని పేషెంట్ ను ఇబ్బంది పెట్టాలని అనుకోరు. తన ముందుకు వచ్చిన ఆరోగ్య సమస్యను ఛాలెంజ్ గా తీసుకొని దాన్ని రూపుమాపేందుకు వైద్యుడు శతవిధాల ప్రయత్నిస్తాడు. దానికి పేషెంట్, పేషెంట్ కుటుంబ సభ్యులు సహకరిస్తే.. సమిష్టి సహకారం వల్ల మాత్రమే పేషెంట్ పూర్తిగా కోలుకోగలుగుతాడు. అది అర్థం చేసుకోకపోవడం వల్లే ఇటీవల హాస్పిటల్స్ పై దాడులు జరుగుతున్నాయి.



















## ఫ్యామిలీ డాక్టర్ సలహా అవసరం..

గతంలో ప్రతీ కుటుంబానికి ఒక ఫ్యామిలీ డాక్టర్ ఉండేవారు. కుటుంబంలో ఎవరికి ఎటువంటి అనారోగ్యం వచ్చినా, ముందు ఫ్యామిలీ డాక్టర్ ను సంప్రదించేవారు. ఆయన ప్రాథమిక పరీక్షలు చేసి అవసరాన్ని బట్టి సంబంధిత స్పెషలిస్ట్ కి రిఫర్ చేసేవారు. దాంతో పేషెంట్ పూర్తి నమ్మకంతో ఆయన సూచించిన వైద్యుడి వద్ద చికిత్స తీసుకునేవారు. ఇప్పుడు అది లేదు. సోషల్ మీడియా ప్రభావంతో సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారు. డాక్టర్ రాసి ఇచ్చిన మందుల్ని కూడా గూగుల్ లో స్కాన్ చేసి వాటిని అనుమానిస్తున్నారు. కష్టపడి పీజీ లు, ఇతర దేశాల్లో స్పెషల్ కోర్స్ లు చదివి పట్టాలు సాధించిన వైద్యుల్ని కేవలం తమకు తెలిసిన పరిజ్ఞానంతో పోల్చుకుని అనుమానించే వారు ఉన్నారు. వైద్యుడ్ని పూర్తిగా నమ్మి వైద్యాన్ని మనస్ఫూర్తిగా స్వీకరిస్తేనే మంచి ఫలితాలు వస్తాయని ఆశ దిమా వ్యక్తం చేసిన శ్రీ రక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620